ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -250 | పేజీలు - 12 వెల - 03/- | మంగళవారం 23 డిసెంబర్ 2025

## క్రైస్తవుల భద్రతకు, గౌరవానికి
# భంగం కలగనివ్వం

### విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.

**ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే విలువలను అందించిన ఏసు సందేశమే స్ఫూర్తి.**

**24వ తేదీ సాయంత్రం లోపు పాస్టర్లకు రూ.51 కోట్ల గౌరవ వేతనం.**

**గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగింది.**



**విజయవాడ, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్)::** క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. క్రైస్తవులకు సంక్షేమం, ఆర్థిక చేయూత అందించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారుమిగతా 2లో...

## బాహుబలి రాకెట్ ప్రయోగానికి
# ముహూర్తం ఖరారు

### ఇస్రో మరో భారీ ప్రయత్నం
### 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు – 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ – 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ – 2 మిగతా 2లో...




## ముగిసిన రాష్ట్రపతి
# శీతాకాల విడిది

### హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం



**హైదరాబాద్,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , మిగతా 2లో...

## అలంకారం కాదు
# పదవి బాధ్యత..

### జనసేన శ్రేణులకు పవన్ దిశానిర్దేశం

**మనకు రెడీమేడ్ కేడర్ లేదు.. పార్టీని మనమే నిర్మించుకోవాలని వ్యాఖ్యలు**



**విజయవాడ,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి నిర్మించాల్సిందే తప్ప, రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీ కాస్తా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీగా మారిపోయినట్లు తమకు సాధ్యం కాదని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వైసీపీకి కాంగ్రెస్ నుంచి రెడీమేడ్ కేడర్, కమిటీలు వచ్చాయని, కానీ జనసేన అలా కాకుండా సొంతంగా పునాదులు వేసుకోవాలని ఆయన అన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు పొందిన మూడు వేల మందికి పైగా పార్టీ నాయకులతో నిర్వహించిన మిగతా 2లో...




## ఎపిలో నిర్మించే
# చిత్రాలకు రాయితీలు

**ఉగాదికి నంది నాటకోత్సవాలను నిర్వహించే ఆలోచన**

**జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ్ ఉత్సవాలు**

**పోస్టర్ ఆవిష్కరణచేసిన మంత్రి కందుల దుర్గేశ్**




**అమరావతి,,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** వచ్చే ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. వీటిని తిరిగి అత్యంత వేడుకగా నిర్వహించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కూడా సుముఖంగా ఉన్నారని తెలిపారు. అమరావతిలో 'ఆవకాయ్' ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా దుర్గేశ్ ప్రకటించారు.మిగతా 2లో...

## రూ. లక్షల కోట్లు అప్పులు చేసి
# ఎదురుదాడా?

**కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు**

**మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి**

**పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు**

**ఇవన్‌ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి**

**పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన**

**కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు**



# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

### మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు

**జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే**

**కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి.**

**మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్**

**హైదరాబాద్,,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే మిగతా 2లో...




# బెల్ట్ తీయండి

### ఆదాయం కాదు..ప్రజల ఆరోగ్యం ముఖ్యం

### అధికారులతో సిఎం చంద్రబాబు

**అమరావతి,,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు.మిగతా 2లో...



# క్రైస్తవుల భద్రతకు, గౌరవానికి భంగం కలగనివ్వం









.(మొదటి పేజీ తరువాయి)

క్రిస్మస్ కేట్ కట్ చేసి మత పెద్దలకు తినిపించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఏసు ప్రభువు ఈ లోకంలో జన్మించిన రోజును మనం క్రిస్మస్ గా జరుపుకుంటాం. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్. మేరీ మాత కడుపున ఏసు ప్రభువు జన్మించిన పవిత్రమైన రోజు మన అందరికీ పండుగైంది. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువలను అందించిన ఏసు సందేశం ఎప్పటికీ మార్గదర్శకం. క్రీస్తు బోధనల్ని ఆయన చూపిన బాటను అంతా అనుసరించాలి. పశువుల పాకలో పుట్టి...గొర్రెల కాపరిగా పెరిగిన ప్రజా రక్షకుడు ఏసు. నమ్మిన సిద్ధాంతం కోసం బలి దానానికి సైతం వెనుకాడని క్రీస్తు గొప్పదనం నుంచి ప్రతి ఒక్కరూ సూార్తే పొందాలి. ప్రభువు తాగ్యాన్ని స్మరించుకోవాలి. శాంతి మార్గాన్ని అనుసరించాలి. ప్రేమ తత్వాన్ని పెంచాలి. ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండి పాపులను సైతం క్షమించాలని బైబిల్ చెబుతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం**

గత ఐదేళ్లలో అసమర్థ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. నేను ఎంత లోతుకు పోతే అన్ని ఎక్కువ సమస్యలు కనపడుతున్నాయి. ఇలాంటి విధ్వంసం నా జీవితంలో చూడలేదు. మనో సంకల్పంతో లక్ష్యాన్ని సాధిస్తున్నాము. 18 నెలల్లో రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితికి తీసుకొచ్చాము. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశాం. క్రైస్తవుల్లో పేద కుటుంబాలు ఉన్నాయి. వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు పథకం, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం,పాస్టర్లకు గౌరవ వేతనాలు ఇలా అన్ని విధాలా క్రిస్టియన్ మైనారిటీలను ఆదుకుంటున్నాం. ప్రత్యేకంగా క్రైస్తవ సమాజం కోసం రూ. 22 కోట్లు ఖర్చు చేసి,44,812 మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాం. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. మే 2024 నుంచి నవంబర్ 2024 వరకు...మొత్తం రూ.30 కోట్లు విడుదల చేశాం. డిసెంబర్ 2024 నుంచి నవంబర్ 2025 వరకు రూ.51 కోట్ల సాయాన్ని ఈ నెల 24వ తేదీ లోగా వారి ఖాతాల్లో వేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**క్రైస్తవులకు ఆర్థిక చేయూత**

క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉపాధి, ఆర్థిక సాధికారత విషయంలో అండగా ఉంటాం. భద్రతకు, గౌరవానికి భంగం కలగనివ్వం . వారి కోసం ఉపాధి పథకాలను పునః ప్రారంభించాం. 2025%--%26లో రూ.20 కోట్లు కేటాయించి,2,000 మంది లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. సీఈడీఎం ఆధునీకరణకు రూ.5 కోట్లు కేటాయించాం, రూ.6 కోట్ల పెండింగ్ బకాయిలను కూడా క్లియర్ చేస్తున్నాం. గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ, టెట్, నీట్, యూపీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. మెగా డీఎస్సీ నిర్వహించాం. కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ లో 26 కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 6,000 మందికి శిక్షణ ఇస్తే 500 మందికి పైగా ఎంపికయ్యారు. భవిష్యత్ లో మరింత మంది శిక్షణ అందిస్తాం. అలాగే 2014 నుంచి 2018 మధ్య 977 చర్చిలకు రూ.70 కోట్లు మంజూరు చేశాం. వీటిలో 377 చర్చ్ ల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. మన హయాంలో గుంటూరులో క్రిస్టియన్ భవన నిర్మాణం కోసం రూ.10 కోట్లు ఖర్చు చేశాం. మరిన్ని నిధులు విడుదల చేసి ఈ ఏడాది క్రిస్టియన్ భవనాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. జెరూసలేం యాత్రకు వెళ్లే క్రైస్తవ సోదర సోదరీమణులకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. వార్షిక ఆదాయంరూ. 3 లక్షల లోపు ఉన్న వారికి రూ. 60,000,రూ. 3 లక్షలకు పైగా ఉన్న వారికి రూ. 30,000 ఇస్తున్నాం. దీని కోసం ఈ ఏడాది రూ.1.50 కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు.

**సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలు**

సమాజ సేవలో క్రైస్తవ సంస్థలు ముందున్నాయి. క్రిస్టియన్ పాఠశాలలు, కాలేజ్ లు, ఆసుపత్రులు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు వెలకట్ట లేనివి. లక్షల మంది జీవితాల్లో మార్పు తెస్తున్నాయి. మిషనరీ పాఠశాలల్లో చదివి ఎంతోమంది ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లారు. క్రమశిక్షణ, సేవ, నాలెడ్జ్ కు మిషనరీ విద్యా సంస్థలు కేంద్రంగా ఉన్నాయి. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, ఆంధ్ర లయోలా కాలేజీ వంటి క్రిస్టియన్ విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నతికి సేవ చేశాయి. ఎన్టీఆర్ కూడా మిషనరీ కాలేజ్ లోనే చదువుకున్నారు. పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.






## ఎపిలో నిర్మించే చిత్రాలకు రాయితీలు

(మొదటి పేజీ తరువాయి)



జనవరి 8 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్య విభాగాల్లో ఈ వేడుకలు ఉండనున్నాయి. కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో వీటికోసం ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను మంత్రి కందుల ఆవిష్కరించారు. అనంతరం సినీ పరిశ్రమ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఏపీలో షూటింగ్ జరుపుకొనే చిత్రాలకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం ఉంటుంది. నంది అవార్డులు.. నంది నాటకోత్సవాలు జరగాలి. నాటకాన్ని సినిమానూ సమానంగా చూడాలని సీఎం పలుమార్లు చెబుతున్నారు. చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారానికి త్వరలో సినిమాటోగ్రఫీశాఖ ఓ సమావేశం నిర్వహించనుంది. కొత్త సినిమాలు విడుదలైనప్పుడు ఏ రకమైన ఆలోచన చేయాలి? వాళ్ల ఇబ్బందులను తొలగించాలన్న దానిపై ఇందులో మాట్లాడతాం. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ వర్గాలేవీ పాల్గొనడం లేదు. వారితో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వారికి వివరిస్తామని మంత్రి దుర్గేశ్ వివరించారు. బడ్జెడెట్‌ను బట్టి సినిమాకు సహకారం అందించాలని ఒక ఆలోచన ఉంది. అలాగే ఏపీలో షూటింగ్ చేసిన సినిమాలకు ఇంకొంత సపోర్ట్ చేయాలి. థియేటర్ల నుంచి ఆదాయం తగ్గుతోంది కాబట్టి, ప్రస్తుతం ఉన్న విధి విధానాల ప్రకారం అత్యధిక బ్జడెట్ సినిమాలకు సహకారం అందిస్తున్నాం. ఇక్కడ రెండు వాదనలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నటీనటుల పారితోషికం కాకుండా సినిమా బ్జడెట్ ఎక్కువగా ఉంటే ఆ సినిమాకు సహకారం ఇవ్వాలని ఒక వాదన నడుస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణులకు పారితోషికంతో కలిపితే సినిమా బ్జడెట్ అవుతుందన్న మరో వాదన కూడా ఉంది. ఈ రెండింటికీ మధ్యే మార్గంగా ఎలా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. ఏపీలో ఎక్కువగా షూటింగ్ సినిమాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం అని మంత్రి వివరించారు.



## బెల్ట్ తీయండి

(మొదటి పేజీ తరువాయి)

బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## అలంకారం కాదు పదవి బాధ్యత..

(మొదటి పేజీ తరువాయి)

'పదవి - బాధ్యత' కార్యక్రమంలో ఆయన కీలక ప్రసంగం చేశారు.

"మన పంట మనమే పండించుకోవాలి, మన తిండి మనమే తినాలి" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పార్టీని కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు మనమే బలోపేతం చేసుకోవాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ నిర్మాణానికి పిఠాపురాన్ని ఒక నమూనాగా తీసుకున్నామని, అక్కడ 53 గ్రామాలకు గాను 51 గ్రామాల్లో ఓటింగ్ పద్ధతి ద్వారా ప్రజాస్వామ్యయుతంగా గ్రామ, బూత్ కమిటీలను నియమించినట్లు వివరించారు. ఇదే పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పారదర్శకంగా అమలు చేయాలని సూచించారు.త్వరలోనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తామని, మార్చి నాటికి రాష్ట్రమంతా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మార్చి 14న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని 'జెన్ జెడ్' థీమ్‌తో నిర్వహిస్తామని చెప్పారు. కూటమిలో భవిష్యత్తులో కొన్ని సర్దుబాట్లు, ఇబ్బందులు తప్పవని, వాటికి సిద్ధంగా ఉండాలని కూడా ఆయన హెచ్చరించారు.పదవి అనేది అలంకారం కాదని, అదొక బాధ్యత అని నిరూపించాలని నాయకులకు హితవు పలికారు. నాయకత్వం అంటే గొడవలు పెట్టడం కాదని, అందరినీ ఏకతాటిపైకి తెచ్చి సమస్యలను పరిష్కరించడమేనని అన్నారు. సమష్టిగా పనిచేసి ప్రభుత్వానికి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

## బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?

### కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు

**పెద్దపల్లి,,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు.



పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
మంగళవారం 23 డిసెంబర్

# ఎమ్మిగనూరు అడ్డాగా.... గంజాయి గర్జిస్తోంది

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 22,(రిపబ్లిక్ న్యూస్)**



గత వైఎస్ఆర్ పాలనలో గంజాయి సాగు, సరఫరా రాష్ట్రాన్ని నాశనం చేసింది. ప్రస్తుత చంద్రబాబు పాలనలో గంజాయి సాగు సరఫరా కాకుండా ప్రత్యేకించి "ఈగిల్ " పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రానికి మేలు చేశాడు. దాదాపు గంజాయి సాగు సరఫరా రాష్ట్రంలో అరికట్టారు. కానీ మన ఎమ్మిగనూరు ప్రాంతంలో తెలుగుదేశం పాలన వచ్చినా గంజాయి సరఫరా ఎప్పటిలాగానే కొనసాగుతోంది. ఇందుకు పోలీస్ అధికారులు బాధ్యత వహించాల్సిందే. ఇటీవల పెద్దకాలువ వద్ద భారీ స్థాయిలో గజాయి పట్టుకోవడం జరిగింది... అంతేకాకుండా నందవరం మండలం లోని కనకవీడు గ్రామంలో గంజాయి పంటసాగు బయట పడింది. గంజాయి మాఫియా ఎమ్మిగనూరు లో ఎప్పటినుండో కొందరు పోలీసుల అండతో అడ్డులేకుండా కొనసాగుతావుంది. సుదర్శన్ రెడ్డి సీఐ వున్న రోజుల్లో అన్ని మాఫియాలు అజ్ఞాతం లోకి వెళ్ళాయి.. కొందరు ఊరు వదలి వెళ్లిపోయారు. ఆయన వెళ్ళిపోయిన వెంటనే మాఫియాలు రెచ్చిపోతున్నాయి. పెద్దకాలువ వద్ద అసాంఘిక పనులు చేస్తున్నారని, గంజాయి పేకాట మాఫియాల నుండి ఒక పోలీసు అధికారి దాదాపు ఇరవై లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తోందని ఇందుకు కొందరు "కానిస్టేబుళ్ల మాఫియా" పనిచేస్తోందని వివరంగా పోలీస్ ఉన్నతాధికారులకు నేను గత కొన్ని నెలలుగా తెలుపుతూనే ఉన్నాను. ఆ అవినీతి అధికారి పై చర్యలు లేవు.. గంజాయి అరికట్టిందిలేదు. పోలీసులు అవినీతి, నిర్లక్ష్యమే గంజాయి మాఫియా బలపడడానికి కారణం. స్థానిక ఎస్ఐ, సీఐ లు పటిష్టంగా పనిచేస్తేనే రాష్ట్రంలో గంజాయి అరికట్టబడుతుంది. ఇప్పటికైనా ఎమ్మిగనూరు పోలీసుల పై విచారణ చేసి చర్యలు తీసుకోకపోతే ఎమ్మిగనూరు మాఫియా అడ్డగా మారిపోతుంది అన్నారు

# ఘనంగా పివి రావు జయంతి వేడుకలు

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 22,(రిపబ్లిక్ న్యూస్)**



ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక సంజీవయ్య నగర్ నందు మాల మహానాడు వ్యవస్థాపకుడు పివి రావు జయంతి వేడుకలను మాల మానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, ఎద్దుల చెన్నయ్య, బుడిమెద్దుల రవిచంద్ర , రమేష్ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, అది తెలియక మాలలు వెనుకబడి ఉన్నారని, అందుకే పివి రావు మాలల అభివృద్ధి కోసం తన ఉద్యోగం కు రాజీనామా చేసి మాల కులము తరపున మాల మహానాడు ఏర్పాటుచేసి మాలల అభివృద్ధికి కృషిచేసిన మహానుభావుడు పివి రావు అని తెలిపారు. అంబేద్కర్ వెనుకబడిన వారి కోసం రాజ్యాంగంలో రాస్తే అది ఇప్పటికి కొంతమంది రాజ్యాంగ కొలువు గురించి తెలియక వెనకబడి ఉండాలని అలాంటి వారి కోసం ఇలాంటి గొప్ప మేధావులు వచ్చి ప్రజలకు తెలియజేయడం చాలా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇలాంటి గొప్ప మేధావులు దేశంలో కొందరే ఉన్నారని ఇలాంటివారిని మనమందరం గుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ వాష్ అండ్ గో' కార్యక్రమం

## అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జాతీయ రహదారులపై ప్రత్యేక తనిఖీలు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 22)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కర్నూలు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'స్టాప్ %–% వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జిల్లాలోని ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ల పరిధిలోని జాతీయ రహదారులపై ఈ ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా లారీలు, ప్రైవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. డ్రైవర్లకు నిద్ర మత్తు రాకుండా ఉండేందుకు నీళ్లతో ముఖం కడిగించి ప్రయాణం కొనసాగించేందుకు




అనుమతిస్తున్నారు. అదే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు తదితర భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. అతి వేగంగా వాహనాలు నడపకూడదని, రాంగ్ రూట్లో ప్రయాణించకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను




ఎక్కించుకోరాదని పోలీసు అధికారులు డ్రైవర్లకు సూచించారు. రహదారి భద్రతలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యమని జిల్లా పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 84 ఫిర్యాదులు స్వీకరణ - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 22)**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హామీ ఇచ్చారు.

కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను ఆయన స్వయంగా స్వీకరించి, ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు మొత్తం 84 ఫిర్యాదులు అందాయి. వాటిలో ముఖ్యమైనవి ఇవికర్నూలు ఎల్పేట వంశీ హెూమ్స్కు చెందిన కంసాలి కార్తీక్ అనంతపురం, బెంగళూరు, కర్నూలు ప్రాంతాల ఉద్యోగులను మోసం చేస్తూ, హైదరాబాద్లోని యాక్సిస్ బ్యాంకులో పనిచేస్తున్న తన స్నేహితుడి ద్వారా అధిక మొత్తంలో క్రెడిట్ కార్డ్ లోన్లు, బిజినెస్ లోన్లు, గోల్డ్ లోన్లు ఇప్పిస్తానని చెప్పి పలు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మోసాలకు పాల్పడి పరారీలో ఉన్నాడని కర్నూలుకు చెందిన ఐదుగురు బాధితులు ఫిర్యాదు చేశారు.

రెవెన్యూ రికార్డుల్లో పొలాన్ని ఆన్లైన్ చేయిస్తానని చెప్పి



డాక్యుమెంట్లు తీసుకుని రూ.5 లక్షల 95 వేలు మోసం చేశాడని ఎమ్మిగనూరుకు చెందిన సుధాకర్ శెట్టిపై దేవనకొండ మండలం నెలిబండ గ్రామానికి చెందిన ఆదినారాయణ ఫిర్యాదు చేశారు.

తనకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నప్పటికీ, అందరూ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నా తనను పట్టించుకోకుండా జీవనాధారం లేకుండా చేశారని ఎమ్మిగనూరుకు చెందిన ఎల్లప్ప న్యాయం చేయాలని కోరారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇంటిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నాడని కర్నూలు ఖండేరి వీధికి చెందిన హుస్సేన్ బీ తన తమ్ముడి కుమారుడు మహబూబ్ బాషాపై ఫిర్యాదు చేశారు.

తన పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుని దాడి చేసిన ఇద్దరిపై చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించాలని ఆదోని పెద్ద



తుంబలంకు చెందిన ఖయ్యూం ఫిర్యాదు చేశారు.

తనకు తెలియకుండా ఇంటిపై లోన్ తీసుకున్న చింతల వెంకట రాముడు మరియు రుణం మంజూరు చేసిన ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు మహాత్మానగర్కు చెందిన పెద్ద వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన అన్ని ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. సంబంధిత పోలీసు అధికారులు ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు.

# స్టేట్ అంతర్ కళాశాల క్రీడల్లో కర్నూల్ మెడికల్ కాలేజ్ విద్యార్థుల హవా

## బాల్ బ్యాడ్మింటన్‌లో విజేతలుగా, ఫుట్‌బాల్‌లో రన్నర్స్‌గా, కబడ్డీలో మూడో స్థానం సాధించిన కేఎంసి జట్లు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 22)**

డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 27వ మెడికల్ మరియు డెంటల్ అంతర్ కళాశాల క్రీడా పోటీల్లో కర్నూలు మెడికల్ కాలేజ్ కు చెందిన వైద్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో తమ ప్రతాపాన్ని చాటారు.

ఈ పోటీల్లో బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో కేఎంసి జట్టు ఫైనల్‌కు చేరుకొని విజేతలుగా నిలిచి ప్రథమ స్థానం సాధించింది. మొత్తం 17 జట్లు పాల్గొనగా, కర్నూలు మెడికల్ కాలేజ్ జట్టు మొదటి స్థానంలో నిలవగా, సిద్ధార్థ మెడికల్ కాలేజ్, విజయవాడ జట్టు రన్నర్స్‌గా నిలిచింది.

అలాగే కబడ్డీ విభాగంలో 23 జట్లు పోటీపడగా, కేఎంసి జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకొని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, శ్రీకాకుళం జట్టుపై విజయం సాధించి మూడవ స్థానం కైవసం చేసుకుంది. ఇటీవల నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో కర్నూలు మెడికల్ కాలేజ్ జట్టు రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం (రన్నర్స్) సాధించిన విషయం తెలిసిందే.

ఈ క్రీడా పోటీలు ఈ నెల 9 నుంచి 12 వరకు జి.ఎస్.ఎల్ రాజమండ్రి మెడికల్ కాలేజ్‌లో



నిర్వహించబడ్డాయి. బాల్ బ్యాడ్మింటన్ టీం కెప్టెన్‌గా బి. మహీధర్ రెడ్డి, కబడ్డీ టీం కెప్టెన్‌గా సి.హెచ్. దినేష్ వ్యవహరించారు.

ఈ సందర్భంగా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ నరసమ్మ అభినందించారు. కర్నూలు మెడికల్ కాలేజ్ విద్యార్థులు వైద్య విద్యలోనే కాకుండా క్రీడా రంగంలో కూడా రాష్ట్ర స్థాయిలో విజయాలు సాధించడం గర్వకారణమని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

అలాగే మెడికల్ కాలేజ్ స్పోర్ట్స్ పోర్టు కమిటీ ఛైర్మన్ విద్యాసాగర్,డాక్టర్లు విజయబాబు, విజయశంకర్, డీఎపి డాక్టర్ ప్రవీణ, ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణల సేవలను ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీ శ్రీనివాస్ రామానుజన్ జన్మదినోత్సవాన్ని జాతీయ ఘన దినోత్సవం గా నిర్వహించారు

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**



శ్రీ శ్రీనివాస్ రామానుజన్ జన్మదినోత్సవాన్ని జాతీయ గణితదినోత్సవంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఓర్వకల్లు నందు HM అయినా పి రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు నాగన్న, శ్రీనివాసులు, బి సుదర్శన్ రెడ్డి,వెంకట శేషయ్య మున్నగు గణిత శాస్త్రవేత్తగా రామానుజాను ఎదిగిన విధానాన్ని, లెక్కలు ప్రతి ఒక్కరి జీవితములో భాగంగా ఉంటుంది. గణితము అన్నీ సబ్జెక్ట్స్ కు మహారాణీ లాంటిదని వివరించారు. గణితంలో తన ప్రతిభను ప్రదర్శించడానికి పేదరికము అడ్డురలేదు. గణితములో రామానుజాను రూపొందించిన వివిధ సిద్ధాంతాలను పరిష్కారం చేసిన వారికి డాక్టరేట్ ప్రధానము చేస్తున్నారంటే ఎంత మేధావియో అర్థ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమములో Best శ్రోతగా ఒక విద్యార్థిని (హర్షితను) ఎంపికచేసి HM అభినందించారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 94 ఫిర్యాదులు

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్







**నంద్యాల క్రైం, డిసెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 94 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు,సివిల్ తగాదాలు, మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని**

1).రెండు సెంట్లు స్థలం రిజిస్ట్రేషన్ చేయిస్తామని వెంకటేశ్వర్లు, అశోక్, రమణయ్యలు 3,50,000/- నగదు తీసుకొని స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణం సాయిబాబా నగర్ కు చెందిన లక్ష్మీదేవి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2).పొన్నాపురం గ్రామానికి చెందిన పసుపుల రూపేంద్ర, నీరజాక్షి నుండి 2024 లో 3.952 స్థలం కొనుగోలు చేయడం జరిగింది. సదరు స్థలాన్ని కొద్ది రోజుల క్రితం శుభ్రం చేసుకున్నందుకు వెళ్లగా రూపేంద్ర నీరజాక్షి మరికొందరు వచ్చి అదనంగా డబ్బులు చెల్లిస్తేనే స్థలం లోకి రాణిస్తాం అని ఆటంకం కలగజేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నాకు న్యాయం చేయండని పొన్నాపురం గ్రామానికి చెందిన సత్యవతి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3).నేను వ్యవసాయం వలన జీవనం చేయుచున్నాను.నావద్ద జిల్లెల్ల గ్రామానికి చెందిన మద్దిలేటి అను వ్యక్తి సుమారు 40 రోజుల క్రితం పాలు ఇచ్చే ఒక బర్రెను కొనుగోలు చేసి తీసుకొని వెళ్ళాడు. ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. డబ్బులు ఇవ్వమని అడుగగా నాపై దౌర్జన్యం చేయుచున్నాడు. నాకు న్యాయం చేయండని అయ్యలూరు గ్రామానికి చెందిన వెంకటరమణ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

4).బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో సర్వే నంబర్ 718/2 నందు మా పూర్వీకుల నుంచి సంక్రమించిన 1.09 సెంట్ల పొలం కలదు.సదరు స్థలం మాది అనే మహేష్ నాగిరెడ్డి అనువారు మాపై దౌర్జన్యం చేసి బెదిరిస్తున్నారని మాకు న్యాయం చేయండని బేతంచర్ల మండలం గోరుగట్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# శకునాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

## శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండల పరిధిలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన గణిత ఉపాధ్యాయులు గజేంద్రుడు, వేణుగోపాల కృష్ణప్ప పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు గణిత దినోత్సవాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. దైనందిన జీవితంలో గణిత ఉపయోగపడుతుందాన్నారు. కాలాన్ని చూడాలన్నా,నగదు ఎంచలన్నా, భూమి కొలవాలనుకున్న గణితం మీదే ఆధారపడాలని వివరించారు. గణితాన్ని విద్యార్థులు ఆసక్తితో ప్రాథమిక స్థాయి నుండే సాధన చేస్తే గణిత%శీ% అతి సులభ%శీ% అని వివరించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2012 వ సంవత్సరం నుండి భారత దేశంలో జాతీయ గణిత దినోత్సవాన్ని శ్రీనివాస



రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్నామన్నారు. గణితంలో ప్రాథమిక సూత్రాలు తెలుసుకోగలగితే గణితం చాలా సులభంగా ఉంటుందని. నేడు ప్రపంచ ఆధునిక శాస్త్రాలలో సైతం గణితాన్ని విరివిగా ఉపయోగిస్తూ విజయం సాధిస్తున్నారని తెలిపారు. శకునాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం, శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఓర్వకల్లు మండల పరిధిలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన గణిత ఉపాధ్యాయులు గజేంద్రుడు క్రిష్టప్ప గణిత దినోత్సవాన్ని గురించి విద్యార్థులకు వివరించారు దైనందిన జీవితంలో గణిత ఉపయోగాన్ని కాలాన్ని చూడాలన్నా నగలు ఏం చేయాలన్నా గణితం నే విద్యార్థులు ఆసక్తితో సాధన చేస్తే గణిత అతి సులభతరం అని వివరించారు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2012 వ సంవత్సరం నుండి భారత దేశంలో జాతీయ గణిత దినోత్సవాన్ని శ్రీ రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్నామన్నారు గణితంలో ప్రాథమిక సూత్రాలు తెలుసుకోగలరు గణితం చాలా సులభంగా ఉంటుందని మేడం ప్రపంచ ఆధునిక శాస్త్రాలలో సైతం గణితాన్ని విరివిగా ఉపయోగిస్తూ విజయం సాధిస్తున్నారని తెలిపారు. గణితం పై విద్యార్థుల ప్రసంగాలు, ప్రతిజ్ఞ ఆకట్టుకున్నాయి.

# క్షేత్రస్థాయిలో టీడీపీ సైనికులకు మీరే రథసారథులు

## అభ్యర్థుల విజయానికి పని చేయాల్సిన బాధ్యత మీదే -నూతన మండల అధ్యక్షులు శిక్షణ కార్యక్రమంలో పల్లె

**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):**
తెలుగుదేశం పార్టీనీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే విధంగా వచ్చే ఎన్నికల్లో నిలబడే పార్టీ అభ్యర్థుల విజయానికి క్షేత్రస్థాయిలో టిడిపి సైనికులకు మండల కన్వీనర్లు, కార్యదర్శులు రథసారథులుగా పనిచేయాలని టీడీపీ సీనియర్ నాయకులు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి బాధ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన టిడిపి మండల అధ్యక్షులు కార్యదర్శులతో అమరావతిలోని మంగళగిరి టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో



కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి మీరే నాంది పలకాలని కోరారు. దేశంలో తెలుగుదేశం పార్టీకి కోటికి మందికిపైగా కార్యకర్తలు ఉన్నారని ఏ ప్రాంతీయ పార్టీకి ఇంతమంది సభ్యత్వం కలిగిన ప్రాంతీయ పార్టీ ఏదీ లేదన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి పనిచేస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 2029 ఎన్నికల్లో చంద్రబాబు మళ్ళీ ఏపీ ముఖ్యమంత్రిగా తిరుగులేని విజయం సాధించే దిశగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమిష్టిగా పనిచేయాలని కోరారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అనుభవం తోపాటు యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో పార్టీలో యువత కు పెద్దపేట వేస్తూ ఏపీని అభివృద్ధి వైపు నడిపించే విధంగా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన మెడికో ఆరుష్ శ్రీవత్స

## అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ విజయశ్రీ




**అనంతపురం క్రీడలు, డిసెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**
అమెట్ యూనివర్సిటీలో దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల టేబుల్ టెన్నిస్ పోటీలకు ఈ నెల 25 నుంచి 28 వరకు చెన్నైలో జరగనున్నాయి. అందులో భాగంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం మెడికో యు. ఎస్. ఆరుష్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తరుపున ద్వితీయ స్థానములో ఎంపికయ్యారు. టేబుల్ టెన్నిస్ లో ఎంపిక పట్ల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వర్షం వ్యక్తం చేశారు. టేబుల్ టెన్నిస్ లో క్రీడాకారులు అద్భుత ఆటతీరు కనబరచడం వలన యూనివర్సిటీకి ఎంపికయ్యారని, కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ్ శ్రీ తెలిపారు. అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో కూడా ఇదే రకంగా మంచి ప్రతిభ కనబరిచి దక్షిణ భారతదేశంలోని ఉత్తమ ఆటగాళ్లు అవార్డులు సాధించుకురావాలని ఉత్సాహాన్ని నింపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.నరసింహ నాయక్, తదితరులు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ వైద్య విద్యార్థులకు చదువుతోపాటు ఆటలలో కూడా బాగా రాణించాలన్న ఉద్దేశంతో మంచి వసతులు సమకూర్చడం వలన, వారిని ప్రోత్సహించడం వలన మునిపెన్నడూ లేనంతగా వైద్య విద్యార్థులు క్రీడలలో కూడా రాణిస్తున్నారని తెలిపారు.

# వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద మోకాళ్లపై నిరసన

## కేంద్ర బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలు నడ్డి విరుస్తుంది

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి







**గుత్తి డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలంలో గాంధీ సర్కిల్ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం సవరణ చేసినందున సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సిపిఎం పార్టీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసినారు సిపిఐ మండల కార్యదర్శి రామదాసు సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు సిపిఎం మండల కార్యదర్శి నిర్మల అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు రామాంజనేయులు వారు మాట్లాడుతూ గతంలో 2004 సంవత్సరంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం రైతులకి అను సంధానం చేయాలని చెరువు కుంటలు పూడిక తీత కొరకు కేంద్రం ఈ చట్టం తీసుకొచ్చింది ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుండేది ప్రస్తుతం రాష్ట్రాల మీద భారం మోపి 40% రాష్ట్రాలు 60% కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని పార్లమెంటులో మూజువాని ఓటుతో ఈ చట్టం సవరణ చేసింది జి రామ్ జి పేరుమీద ఉపాధి పథకం మార్పు చేసింది దీంట్లో పేద ప్రజలకు నష్టం తగులుతున్నదని కొర్రీలు పెట్టి ఈ చట్టం పూర్తిగా లేకుండా చేయాలని కుట్రపూరితంగా వ్యవహరించింది దీనికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు ధర్నాలు చేపట్టడం జరుగుతున్నది జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సవరణ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి రైతన్న కి అనుసంధానం వెంటనే చేయాలి గతంలో తెచ్చిన ఈ చట్టాన్ని అలాగే కొనసాగాలి లేని పక్షంలో అన్ని పార్టీలు కలుపుకొని పెద్ద ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడమైనది ఈ నిరసన ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి రమేష్,నరసింహ,మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చందు, ఉన్నూరమ్మ, జయమ్మ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు గుత్తి కమిటీ ధనుంజయ కమిటీ సభ్యులు మల్లికార్జున నజీర్ కేశవ తదితరులు పాల్గొని కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన తెలియజేశారు సిపిఎం సిపిఐ అఖిలభారత రైతు కూలీ సంఘం గుత్తి కమిటీ, ,

# ముందస్తు అక్రమ అడ్మిషన్లను అరికట్టాలి: ఏఐఎస్ఏ



**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా వ్యాప్తంగా ఉన్న నారాయణ,చైతన్య , ఎస్ ఆర్ పాఠశాలలు, కళాశాలల పై చర్యలు తీసుకోవాలి అని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) నాయకులు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా అధ్యక్షులు శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు భీమేష్ మాట్లాడుతూ నారాయణ,చైతన్య , ఎస్ ఆర్ పాఠశాలలు, కళాశాలల పై ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. రంగురంగుల కరపత్రాలతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి 2025- 26 విద్యాసంవత్సరం పూర్తి కాకమునుపే 2026- 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లను ఇప్పటినుంచి ప్రారంభించాయని మండిపడ్డారు. అక్రమంగా అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాలలు, కళాశాల పైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలు సమయానికి పరిష్కరించాలి: కలెక్టర్ డా.లక్ష్మీశ అధికారులకు కఠిన ఆదేశాలు




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
విశాఖపట్నం: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతను పెంచేందుకు అన్ని అధికారులపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జెడ్పీ సీఈవో కె.కన్నమన్, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం తదితరు లతో కలిసి పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన 229 అర్జీలు స్వీకరించి, వీటిని తక్షణమే పరిష్కరించా ల్సిందిగా ఆదేశించారు. ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఉపాధి కల్పన, రెవెన్యూ సేవలు, వేసవి తాగునీటి సమస్యలు, హాస్టళ్ల ముస్తాబు కార్యక్రమం, సౌర విద్యుత్ పథకాలు, పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి అవసరమైన చర్యలు, కేంద్ర ప్రాయోజిత స్కీం అమలు, మరియు వచ్చే మూడు సీజన్లకు ప్రణాళికలు మొదలైన అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

అంతేకాకుండా ఎంఎస్ఎంఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్, కొత్త పారిశ్రామిక యూనిట్ల ప్రారంభం మరియు ఉన్న యూనిట్ల అభివృద్ధికి చర్యలు, వాట్సాప్ గవర్నెన్స్ అవగాహన శిబిరాలు, విశాఖపట్నంలో 100 పెట్టుబడుల ఎంవోలకు అవసరమైన సహాయ సహకారం అందించడం, పీ4 కార్యక్రమాన్ని సమన్వయంతో అమలు చేయడం వంటి విషయాలను కలెక్టర్ లక్ష్మీశ ప్రాధాన్యతగా ప్రస్తావించారు.

కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల సాగుకు కొత్త మేళం

## : ఎన్టీఆర్ జిల్లాలో సమగ్ర యాజమాన్య పుస్తకం ఆవిష్కరణ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
తక్కువ సారవంతమైన, అరకొరగా నీటి సౌకర్యం ఉన్న భూభాగాల్లో పూర్వపు సాంప్రదాయ పంటలను ప్రోత్సహించడానికి, జాతీయ ఆహార భద్రత మరియు న్యూట్రిషన్ మిషన్ 2025-26 కింద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఈ సందర్భంగా, ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం, పెరుమామిళ్లపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం సంకలనం చేసిన "చిరుధాన్యాల సాగుకు మేలైన యాజమాన్య పద్ధతులు" పుస్తకం జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ చేతుల మీదుగా ఆవిష్కరించబడింది.

ప్రకృతికి అనుగుణమైన ఈ పద్ధతులు, అధిక ఫైబర్, నాణ్యమైన ప్రోటీన్, ఖనిజాలతో సమృద్ధిగా ఉండే చిరుధాన్యాల ప్రాధాన్యతను రైతులలో పెంపొందించేందుకు దోహదపడతాయి. జిల్లా వ్యవసాయ అధికారులు చెప్పారు, "ఈ పుస్తకం రైతులకు పచ్చిపంటల సమగ్ర యాజమాన్య పద్ధతులను అవగాహన కల్పిస్తూ, ఆకస్మిక వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగుచేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది."

# అమాయక వ్యక్తులపై విచక్షణ రహితంగా దాడులు

## నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు -బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్

**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):**
బుక్కరాయసముద్రం మండలం పొడరాళ్ల గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులపై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఇళ్లల్లోకి విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన పడరాళ్లలో చోటు చేసుకుంది. సోమవారం దాడి చేసిన ఘటనలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఇళ్లల్లోకి దూరి ముసలి వాళ్ళని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. నాన్న దుర్భాషలాడుతూ పరుష పదజాలంతో తిట్టారు. రెచ్చిపోతూ మీకు ఎవడు అడ్డం వస్తారో ..వారి పైన కూడా ఇలాగే దాడి చేస్తాం మీకు ఇష్టం వచ్చిన చోట చెప్పుకోండి అంటూ హుకుం జారీ చేశారు.మహిళలు అని





చూడకుండా ఎక్కడబడితే అక్కడ పట్టుకుని లాగి కొట్టారు. అడ్డు వచ్చిన మగవారిని కూడా పక్కకు నెట్టి మరీ దారుణంగా దాడి చేశారు. దీంతో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలపాలై అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వారిపై కక్షగట్టి దాడులు చేసి గ్రామంలో ఉండకుండా చేయడానికి పన్నాగం పండినట్లు తెలుస్తోంది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని.. విచక్షణ రహితంగా దాడి చేసి భయాందోళనకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వేడుకుని బ్రతిమాలిన కూడా వదిలిపెట్టకుండా దాడి చేశారని బాధితులు వాపోయారు. దాడి చేసిన వారిలో పెద్ద నాగభూషణ్, చిన్న నాగభూషణ్. తిప్పన. సాకే ఓబిలేష్. సాకే వెంకటేష్ లు ఉన్నట్లు తెలిపారు. తమపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వారిపై బుక్కరాయసముద్రం పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పొడరాళ్ల గ్రామంలో మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పీజీఆర్ఎస్‌లో 24 వినతులు స్వీకరణ

## నందిగామలో ఆర్డీవో బాలకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, డిసెంబర్ 22: (రిపబ్లిక్ న్యూస్)**ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేం దుకు ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమం నందిగామలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 24 వినతులు/ఫిర్యాదులు స్వీకరించారు. శాఖల వారీగా అందిన వినతుల వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు 16,




రూరల్ వాటర్ సప్లయ్స్ శాఖకు 2, పోలీస్ శాఖకు 1, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖకు 2, ఇతర అర్జీలు 3 అందినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కె.బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించి సంబంధిత శాఖల అధికారులుత్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ కూడదని, బాధ్యతతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**కొత్తగా తీసుకొచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలి -సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం -వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద నిరసన**







**అనంతపురం క్లాక్ టవర్,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు రావడాన్ని నిరసిస్తూ వాము పక్ష పార్టీల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో టవర్ క్లాక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి,
సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర కుమార్, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీరం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించిందని, ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమి లేదని ఎద్దేవా చేశారు. వేతనాలు పెరుగుదల పని దినాల తెంపు సవ్యంగా లేకపోవడం సగటు వేతనం 240 తగ్గించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసింది. చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసేస్తారేమో అని అనుమానం కూడా ఉందన్నారు.
రాష్ట్రాల మీద భారం మోపేవిధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు రాష్ట్రాలు 10 శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న 260 రూపాయల సగట వేతనం కాకుండా 240 రూపాయల సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు. అయితే చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం పొందిందన్నారు. గత యూపీఏ ప్రభుత్వం చట్టం తెచ్చేముందు దేశంలో అందరి అభిప్రాయాలు తీసుకున్నది. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంతృత్వ ధోరణి కనపరిచారని మండిపడ్డారు.ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఉపాధి హామీ బడ్జెట్ కి పదివేల కోట్ల అవసరం ఉంటుంది మరి అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వం వేస్తున్న భారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోద యోగ్యము కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్డీఏలో భాగ్య స్వామి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన కుట్రను వ్యతిరేకించాలన్నారు. ప్రశ్నించకపోతే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలని, రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పద్మావతి జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య రమణయ్య రాజేష్ కుల్లాయిస్వామి చిరంజీవి పెద్దయ్య నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు రాప్తాడు మండల కార్యదర్శి నరేష్ సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు సిపిఐ జిల్లా సమితి సభ్యులు అల్లిపిర ఏల్లుట్ల నారాయణస్వామి వరలక్ష్మి సిపిఎం నాయకులు చంద్ర వాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాగరాజు ఎస్యుసిఐ నాయకులు మహేష్ సిపిఐ ఎంఎల్ రామాంజనేయులు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ ఆనంద్ నగర కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా తీర్పుతో గ్రామ బాధ్యతలు.

**-బి ఆర్ఎస్ సర్పంచ్ పడమటి రమేష్.**





**పుల్కల్ డిసెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలంలోని గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా గ్రామ ప్రజల నమ్మకాన్ని గెలిచి సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ గా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు పంచాయతీ సెక్రెటరీ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి ఇంటి సమస్యను పరిష్కరిస్తూ గ్రామ వికాసానికి తోడ్పడతానని గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ సర్పంచ్ పడమటి రమేష్ అన్నారు. నన్ను గెలిపించిన నా గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని ప్రతి ఇంటి ఆడపడుచులకు అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు ఎలాంటి ఆపద వచ్చినా మీ సమస్య నా భుజాల పైన వేసుకొని పరిష్కరిస్తానని సర్పంచ్ పడమటి రమేష్ అన్నారు.

# టూటౌన్ సీఐ శ్రీకాంత్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ

**దాడి సంఘటన తెలుసుకుని ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే**

**చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఈ ప్రభుత్వ వదలదన్న ఎమ్మెల్యే**



**అనంతపురం క్రైమ్,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** నిందితున్ని పట్టుకునే క్రమంలో కత్తితో దాడి చేయడం వల్ల టూటౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ గాయపడ్డారని పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీఐ శ్రీకాంత్ ను ఫోన్ ద్వారా పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం ఆకుతోటపల్లిలో జరిగిన సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి విజయవాడ పర్యటనలో ఉన్న కారణంగా సీఐ శ్రీకాంత్ కు ఫోన్ చేసి మాట్లాడారు. సంఘటన ఎలా జరిగిందన్నది ఆరా తీశారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, పోలీసులతో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీఐ శ్రీకాంత్ యాదవ్ ను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, యువనాయకుడు బోయపాటి అశోక్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు సింగవరం రవి నియోజకవర్గ టిడిపి నాయకులు పరామర్శించారు. సీఐకి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాసుపత్రి వైద్యులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో అసాంఘిక శక్తులకు, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారికి స్థానం లేదని.. ఇలాంటి సంఘటనలపై సీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు. పోలీసులు తీసుకునే చర్యలకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# “కరెంటోళ్ల జనబాట”కు ఏపీఎస్పీడీసీఎల్ శ్రీకారం

**నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అనంతపురం విద్యుత్తు, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) “కరెంటోళ్ల జనబాట” పేరిట మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో “కరెంటోళ్ల జనబాట” పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**పాఠశాలలు, అంగన్వాడీ ప్రాంగణాలపై ప్రత్యేక దృష్టి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం విద్యుత్ శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటించాలని, 11 కేవీ లైన్లు, ఎల్టి లైన్లు, వ్యవసాయ విద్యుత్ లైన్ల పరిశీలన, క్రిందకు వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల గుర్తింపు, మార్పు చేపట్టడం చేయాలన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిన్నెల ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు, పాఠశాలలు, అంగన్వాడీ ప్రాంగణాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం చేయాలని, ఫలితంగా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం , స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు కూడా కరెంటోళ్ల జనబాట కార్యక్రమం దోహదపడనుందని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు డయల్ యువర్ సీఎండీ (8977716661) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సోమవారం ఉదయం 8:30 గంటల నుంచి 9:30 గంటల వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 లేదా 1800 425 155333ను ఉపయోగించుకోవాలన్నారు. ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డీఈఈ, ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ

**జిల్లా అధ్యక్షుడు శోధన పల్లి కుల్లాయప్ప**





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, డిసెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** కదిరి నియోజకవర్గంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు శోధన పల్లి కుల్లాయప్ప ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో పేదల కష్టాలను గుర్తించిన ఆయన దుప్పట్లు పంపిణీకి శ్రీకారం చుట్టారు. సోమవారం దాదాపు 25 వేల విలువైన దుప్పట్లను ఇంటింటా వెళ్లి పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. తలుపుల మండలంలోని ఓబులరెడ్డిపల్లి గ్రామంలో శోధనపల్లి కుల్లాయప్ప కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 30 కుటుంబాలకు పూలు పండ్లతో పాటు సొంత డబ్బులు వెచ్చించి తెచ్చిన దుప్పట్లను అందజేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చలి తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల పేద కుటుంబాల వ్యక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తన సొంత డబ్బుతో పేద కుటుంబాలకు ఉడతా భక్తిగా తమ వంతు సాయం చేస్తూ సేవలందిస్తున్నానని తెలిపారు. అసలే చలికాలం ఆపై కొండల ప్రాంతం కాబట్టి తలుపుల మండలంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఎముకలు కొరికే చలికి వణుకుతున్న వారిని చూసి చలించిపోయారని, అందు కోసం వారికి దుప్పట్లను అందజేసినట్టు తెలిపారు. దుప్పట్లను అందుకున్న కుటుంబాలు జిల్లా అధ్యక్షుడు శోధన పల్లి కుల్లాయప్పకు కృతజ్ఞతలు తెలియజేశారు.దుప్పట్లను అందుకున్న వృద్ధురాలు మాట్లాడుతూ కొండ ఈదురుగాలుల వల్ల చలి ఎక్కువ ఉందని, చలి తీవ్రతకు తట్టుకోలేకపోతున్నామని తెలిపారు. మీరు దుప్పట్లను ఇవ్వడం వల్ల మాకు కొంత స్వాంత చేకూరిందని కితాబిచ్చారు. వృద్ధురాలు పాలు పండ్లు దుప్పట్లను అందుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## డిసెంబర్ 29న రాష్ట్రవ్యాప్తంగా జరుగు బీసీ ప్రతిఘటన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

### - బహుజనసేన - ఆంధ్రప్రదేశ్




**విజయవాడ-ధర్నా చౌక్22,డిసెంబర్ ( రిపబ్లిక్ న్యూస్ )** ఈరోజు రాష్ట్ర రాజధాని విజయవాడ నడిబొడ్డున ధర్నా చౌక్ నందు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ మహాధర్నా కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు – శ్రీ చందు గారు.. వీరు మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్లో 1986లో ఆగిన బీసీ బీసీ రిజర్వేషన్ల హక్కులు.. నేటికీ పరిష్కారం కాకపోవడం పాలకుల చేతగాని తనమేనని వీరు విమర్శించారు. ఈ ధర్నా కార్యక్రమానికి బీసీ నవచైతన్య వేదిక నాగరాజు గారు గారుబీసీ నవచైతన్య వేదిక నాగరాజు గారు అధ్యక్షత వహించారు. వీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు.. ఈ క్రింది డిమాండ్ లో పెట్టారు. 1.చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, 2.మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 33% సబ్కోట 3.జన గణనలో బీసీల కుల గణన చేపట్టాలి.. 4.బీసీ కులగనన జరిగిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. 5. కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి బీసీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలని, 6.జాతీయస్థాయిలో బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి. ఈ డిమాండ్స్ తో ధర్నా చౌక్ లో బీసీ నిరసన కార్యక్రమం జరిగింది. డిసెంబర్ 29న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే బీసీ ప్రతిఘటన నిరసన కార్యక్రమం పోస్టర్లను అనంతరం ఆవిష్కరించారు. అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు బీసీ నిరసన కార్యక్రమాన్ని చేయాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, మహిళలు, బహుజన సేన నాయకులు కుప్పం శివకుమార్, మావిళ్ళ వెంకటేష్,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఆర్ఎంటి ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలి...

### ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రైస్తవ సి.ఆర్.ఎం. టి ఉద్యోగస్తుల సమస్యలుపరిష్కరించకుంటే ఎన్నికలలో గుణపాఠం చెబుదాం చెబుతాం...

### విజయవాడ ధర్నా చౌక్ లో బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు.





**విజయవాడ - ధర్నా చౌక్22,డిసెంబర్ (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా సి.ఆర్.ఎం.టి ఉద్యోగస్తులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని.. ఉద్యోగస్తులను విద్యా వ్యవస్థలోకి విలీనం చేసుకోవాలని, టి ఎ డి ఎ వేతనాలను పెంచాలని, శిశు సంక్షేమ సెలవులు ప్రకటించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని ఇంక్రిమెంట్లు మాకు ప్రకటించాలని డిమాండ్లపై జరుగుతున్న ఆత్మగౌరవ నిరసన కార్యక్రమానికి శ్రీ చందు గారు ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. వీరు మాట్లాడుతూ భారత రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 15,16సమానత్వ హక్కును సూచిస్తాదని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, వీరు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఆర్ఎన్టి ఉద్యోగస్తులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని ఎక్కడ ఎలాంటి ఉద్యమం జరిగినా అందులో ముందుండి పోరాటం చేస్తామని వీరు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సిఆర్ఎంపి ఉద్యోగస్తులు మహిళలు, బహుజన సేన నాయకులు కుప్పం శివకుమార్ మావిళ్ళ వెంకటేష్ మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## స్టేట్ బార్ కౌన్సిల్ ఎలక్షన్లో పోటీ చేస్తున్న చలసాని అజయ్ కుమార్ ని గెలిపించండి

### -పీలేరు లాయర్లను అభ్యర్థించిన యువ న్యాయవాది టియల్ వెంకటేష్




**పీలేరు, 22,డిసెంబర్( రిపబ్లిక్ న్యూస్ )**
పీలేరు పట్టణంలో యువ న్యాయవాది టీయల్ వెంకటేష్ కార్యాలయంలో న్యాయవాదులు మహమ్మద్ ఇర్ఫాన్, చాంద్ భాషా, సయ్యద్ జావిద్, లాయర్ ను పిలిచి వారికి ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని అజయ్ కుమార్ గారు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎలక్షన్లో పోటీ చేస్తున్న సందర్భంగా దానికి సంబంధించిన డైరీలను, క్యాలెండర్లను, ఇచ్చి మొదటి ప్రాధాన్యత ఓటును వెయ్యాలని అభ్యర్థించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లాయర్లు ఎదుర్కొంటున్న సమస్యల పైన వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఇండియన్ లాయర్ అసోసియేషన్ అని వారన్నారు గత కొన్ని సంవత్సరాలుగా ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షునిగా జాతీయ కార్యదర్శిగా, పనిచేసిన అనుభవం, బెజవాడ బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం చలసాని అజయ్ కుమార్ గారికి ఉందని అలాంటి అడ్వకేట్ ని గెలిపించుకుంటే సామాన్య అడ్వకేట్స్ అందరికీ న్యాయం జరుగుతుందని వారు అన్నారు కాబట్టి ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు

## పొన్న గ్రామపంచాయతీ నూతన పాలక కార్యవర్గం ఏర్పాటు .



**పొన్న 22 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ మండలం పొన్న గ్రామంలో సోమవారం రోజు ఉదయం 10 గంటలకు పొన్న నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పాటు చేయడం జరిగినది. పొన్న గ్రామ సర్పంచ్ గా చౌహాన్. భారతి ప్రమాణస్వీకారం చేయగా, ఉప సర్పంచ్ గా కేంద్రే. అర్చన బాయి ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్న గ్రామస్తులు మరియు అన్ని సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

## కేరూర్ గ్రామ సర్పంచ్ గా కార్తీక్ గౌడ్ ప్రమాణ స్వీకారం.





**వట్పల్లి డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**అందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల పరిధిలో కేరూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ కార్తీక్ గౌడ్ , వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ , వాడు సభ్యుడు ప్రమాణస్వీకారం మరియు సభ్యులను కొత్త సర్పంచ్ శాలువాలతో సత్కరించారు. అనుసూజ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తనను గెలిపించాలని ఆమె అన్నారు. నన్ను గెలిపించిన మన గ్రామ ప్రజలందరికీ ఇలాంటి ఆపద రాకుండా కష్టసుఖాలలో మీ బాధను నేను పంచుకుంటానని నన్ను గెలిపించిన మా కేరూర్ గ్రామ ప్రజల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని ఆమె హితువు పలికారు.

## కంపోస్ట్‌యార్డ్ ఏర్పాటు చేస్తే కాలనీలో ఉన్న ప్రజలు అనారోగ్యానికి గురవుతారు

### తహసిల్దారికి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు

### కంపోస్ట్ యాడ్ ఆపకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం

**గుత్తి డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని నేమతాబాద్ జగనన్న కాలనీలో కంపోస్ట్‌యార్డ్ ఏర్పాటు చేయరదని కోరుతూ కాలనీవాసులుసోమవారం మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియా,తహసిల్దార్ పుణ్యవతికి వినతి పత్రం అందజేశారు.కాలనీవాసులు రఘునాథ్ రెడ్డి, వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు షఫీ, సిపిఎం రమేష్ మాట్లాడుతూ.. నేమతాబాద్ జగనన్న కాలనీలో కంపోస్ట్ యార్డ్ ఏర్పాటు చేస్తే కాలనీలో ఉన్న ప్రజలు అనారోగ్యాలకు గురవుతారనివారు పేర్కొన్నారు.కాలనీలో కంపోస్ట్ యార్డ్ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని వారికి విన్నవించారు. కాలనీలో రోడ్లు గాని సరిగా లేవు జగన్ హయాంలో



నాలుగు చోట్ల జగనన్న పేద మధ్యతరగతి ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చారు లచ్చానా పల్లి రోడ్డులో ఉన్న లేఔట్ లో కంపోస్ట్ యార్డ్ ని నేమతాబాద్ కు లేఔట్ లోకి తరలిస్తున్నారు కంపోస్ట్ యాడ్ ఎక్కడికైనా తరలించాలని, లేకుంటే ఇక్కడ ప్రజలు ఇబ్బందులు గురవుతారని ఇక్కడ




పార్కుని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షుడు రఘునాథరెడ్డి ,మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు షఫీ, సిపిఎం రమేష్, ఎస్ఎఫ్ఐ నవీన్ మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద రెడ్డిపేట గ్రామ సర్పంచ్ గా కుమ్మరి అనసూజ లింగం ప్రమాణ స్వీకారం.





**పుల్కల్ డిసెంబర్ 22 రిపబ్లిక్ న్యూస్ ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం పరిధిలో పెద్ద రెడ్డి పేట గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచిగా కుమ్మరి అనసూజ లింగం , వాడు సభ్యుడు ప్రమాణస్వీకారం మరియు సభ్యులను కొత్త సర్పంచ్ శాలువాలతో సత్కరించారు. అనుసూజ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తామని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తనను గెలిపించాలని ఆమె అన్నారు. నన్ను గెలిపించిన మన గ్రామ ప్రజలందరికీ ఇలాంటి ఆపద రాకుండా కష్టసుఖాలలో మీ బాధను నేను పంచుకుంటానని నన్ను గెలిపించిన మా పెద్ద రెడ్డిపేట గ్రామ ప్రజల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని ఆమె హితువు పలికారు.

## కాకాని నగర్‌లో కొత్త మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా విజయ్, ఇమామ్ హుస్సేన్ బాధ్యతలు స్వీకరణ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లుగా విజయ్ పార్థసారథి మరియు ఫేక్ ఇమామ్ హుస్సేన్ లను ఆహ్వానించి, మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట చిన్న బాబుని కూడా కలిసీ, వారి సహకారానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి కార్యక్రమం.




**గుత్తి డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ ఆధ్వర్యంలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈయన తమిళనాడు లోని ఈరోడ్ గ్రామంలో 1887 డిసెంబర్ 22న జన్మించారు. ఈయన లెక్కలు తరగతి లో ఉపాధ్యాయుడు పాఠం చెబుతుండగా ఒక సంఖ్య ను అదే సంఖ్య తో భాగిస్తే "1"భాగ ఫలము వస్తుందని ఉపాధ్యాయుడు వివరించారు. వెంటనే ఒక అబ్బాయి లేచి "0"ను "0"చే భా గిస్తే "1" వస్తుందా?అని ప్రశ్నించారు. అప్పుడు ఆ ఉపాధ్యాయుడు ఆశ్చర్య పోయాడు.ఆప్రశ్నించిన బాలుడే శ్రీనివాస రామానుజన్. అందుకే ఆయన పుట్టినరోజు రోజునే "జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటాము. ఈయన చిన్న తనం నుండే గణితంలో మేధావిగా పేరు తెచ్చుకునాడు. ఈయన తనకన్నా పెద్ద తరగతుల విద్యార్థుల కు గణిత పాఠాలు చెప్పేవారు. ఈయన 13 సంవత్సరాల వయస్సు లో త్రి కోణమితిని అధ్యయనం చేయడమే కాక ,క్రొత్త సూత్రాలను కూడా కనిపెట్టారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి,దేవదాస్,విజయ భాస్కర్ రెడ్డి,శామ్యూల్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ వాసరి మల్లేశం కీ సన్మానం.

### -మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్.-మాజీ సర్పంచ్ ప్రియతం రెడ్డి.



**అందోల్ డిసెంబర్ 22 ( రి పబ్లిక్ న్యూస్)**
అందోల్ నియోజకవర్గం అందోల్ మండలంలోని సాయిబాన్ పేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన వాసరి మల్లేశం కీ ఆందోల్ జోగిపేట మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్ సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో బద్రి ప్రభాకర్, కాంగ్రెస్ సీరియల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగుల సమస్యలు

# ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

**ఎస్టీ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి**

**పదవ తరగతిలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు చేపట్టాలి**

**గిరిజన సంక్షేమ వసతిగృహాలలో పరిశుభ్రతను పాటించాలి -ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప**





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప పేర్కొన్నారు. సోమవారం ఎస్ బి ఐ కాలనీలోని రామకృష్ణ పీజీ కళాశాల సెమినార్ హాలులో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. అధికారులు ఎస్టీ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. గిరిజన వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని వచ్చే ఏడాది ప్రతి వసతిగృహంలో 100% విద్యార్థులను చేర్పించే విధంగా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని హాస్టల్ వార్డెన్ లకు సూచించారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యే విధంగా ఇప్పటినుంచే వారికి ప్రత్యేక ట్యూషన్లు ఏర్పాటు చేసి బాగా చదివించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టాలని ఎక్కడైనా మెనూ పాటించని యెడల సంబంధిత వార్డెన్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఎస్టీ వసతి గృహాలలో గదుల సమస్య, మంచినీటి సమస్య, మరుగుదొడ్ల వంటి సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారి సమస్యలపై పలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఇకనుంచి ఎస్టీ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని విద్యార్థుల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, వసతిగృహాల వార్డన్లు, ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గత 24 సంవత్సరాలుగా జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాలలో పాల్గొంటున్న పాములపాడు సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ.

**పాములపాడు డిసెంబర్ 22 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలో, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ గత 24 సంవత్సరాలుగా అనేక సమావేశ సేవా కార్యక్రమాలతో పాటు, ప్రత్యేకంగా జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాలలో విరివిగా పాల్గొని, విజయవంతం చేయడానికి కృషి చేయడం జరిగిందని సంస్థ అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలీ తెలియజేశారు. ఈ సందర్భంగా సేవా భారతి (వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి మాట్లాడుతూ 2002వ సంవత్సరం నుండి నేటి వరకు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాల అవగాహన ర్యాలీలలో, ఏపీఎస్ఆర్టిసి బస్టాండ్ లో మా స్వచ్ఛంద సంస్థ కొరకు కేటాయించిన బూత్ నెంబర్-27లో ప్రయాణంలో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరూ పోలియో వ్యాధి బారిన పడకుండా, ముందు జాగ్రత్తగా బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలలో ఎక్కే వారిని, దిగేవారిని గుర్తించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చేవారు, మరియు ఇక్కడి



నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికుల పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. మొత్తానికి దేశంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్వచ్ఛత సంస్థల ప్రతినిధులు, అంగన్వాడీ వర్కర్లు, ప్రభుత్వ అధికారులతో కలిసి దేశంలో పోలియో వ్యాధిని నిర్మూలించడానికి పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం అమలు చేస్తూ, విశేష కృషి చేయడం గర్వకారణం అన్నారు. ఈ 2025, డిసెంబర్ -21,22,23 వ తేదీలలో నిర్వహించిన పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో మాతోపాటు, పాములపాడు పీహెచ్సీ వైద్యాధికారిణి- ఈ.వి.నాగలక్ష్మి దేవి, డాక్టర్- ఎం.మహమ్మద్ బేక్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.ఎన్.వి.రాజు, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ జి.మల్లికార్జున, ఎంపిహెచ్ఏ (మేల్)-డి.రామ్ నాయక్, ఎంపిహెచ్ఎస్ (మేల్) ఏం.మద్దయ్య, ఫార్మసిస్ట్- ఎస్.మూస సలాం, సిహెచ్ఓ-అన్నమ్మ, మద్దూరు సిహెచ్ఓ- కే.రేణుకా దేవి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్-లింగాల.నాగరాజు, భూ రీసర్వే డిటి- వి.సుప్రియా, ఎంఎన్ఓ లు- సి.హరికృష్ణ, ఎన్.శాలు, ఎస్ఎడబ్ల్యూ-ఎన్.పుల్లయ్య, వీఆర్వో- వై.శివన్న, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.ప్రసాద రావు, పాములపాడు గ్రామ సర్పంచ్- మేకల.భాగ్యమ్మ, టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, ఎం.రాజశేఖర్, డీలర్ నాగభూషణం, తదితర వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పిల్లలకు పోలియో చుక్కలు వేసి విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు జగ్గయ్యపేట ఉపాధ్యాయినీల ఎంపిక

**అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన డివిజన్ స్థాయి ఆటల పోటీలలో త్రోబాల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయినీలు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అనంతరం మైలవరం పట్టణంలోని లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్లో నిర్వహించిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలలో మరింత ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారు:కే. హేమ మాధవి జగ్గయ్యపేట గర్ల్స్ హై స్కూల్



(హెచ్ఎం)ఏ.జయవాని జగ్గయ్యపేట గర్ల్స్ హై స్కూల్ ఎం.శ్రావణి గౌరవరం హై స్కూల్, జగ్గయ్యపేట మండలంఎల్.ఈశ్వరి జగ్గయ్యపేట గర్ల్స్ హై స్కూల్సి. హెచ్. చాముండేశ్వరి జగ్గయ్యపేట ఎం.పీ.పీ.ఎస్ స్కూల్ ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయినీలు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరిచి విజయాలు సాధించి జగ్గయ్యపేటకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు క్రీడల్లోనూ ముందుండటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ ఘంటా వెంకటేశ్వరరావు, రెడ్డి, వై.మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ మార్కెట్ యార్డు పాలకవర్గం ప్రమాణస్వీకారం







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మార్కెట్ యార్డు పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ యార్డు చైర్పర్సన్ పిట్టల శ్రీదేవి, వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్తో పాటు పాలకవర్గ సభ్యులకు తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేషనల్ హైవేపై నందిగామ మార్కెట్ యార్డు ఉండటం వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఎంతో మేలు జరుగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలకవర్గ సభ్యులు ఎప్పటికప్పుడు రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అధికారులతో సమన్వయంతో పని చేస్తూ రైతులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు మెరుగుపడేలా కృషి చేయాలని కోరారు. రైతులు నేరుగా తమ సమస్యలను తెలియజేసుకునేలా పాలకవర్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, మార్కెట్ యార్డు అభివృద్ధికి సమిష్టి బాధ్యతతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, రైతు నాయకులు, అధికారులు, పాలకవర్గ సభ్యులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యవసాయ అధికారిగా పవన్ కుమార్

**-ప్రకటించిన జై కిసాన్ ఫౌండేషన్**



**బండి ఆత్మకూరు, డిసెంబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):-** జై కిసాన్ ఫౌండేషన్ పురస్కారాల్లో భాగంగా బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఉత్తమ మండల వ్యవసాయ అధికారిగా ఎంపికైనట్లు జై కిసాన్ ఫౌండేషన్ ప్రకటించింది. డిసెంబర్ 23 జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని జై కిసాన్ ఫౌండేషన్ ఉరువకొండ వారు రాయలసీమ జిల్లాల పరిధిలో 8వ జై కిసాన్ ఫౌండేషన్ పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు నేడు అనగా మంగళవారం జరగబోయే జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాలను ఎంపికైన అవార్డు గ్రహీతలకు అందజేయనున్నారు. ఇందుకోసం జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో పవన్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. దీంతో మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం దృష్టికి వెదురు సమస్య

**మేదరుల ఉపాధి కల్పించాలని జనసేన మండలాధ్యక్షుడు వినతి**



**బండి ఆత్మకూరు ,డిసెంబర్ 22,( రిపబ్లిక్ న్యూస్):-** అటవీ సంపదపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న చెంచు, మేదరి, ఎరుకల కుటుంబాలకు ఉపాధి కల్పించాలని జనసేన బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు బండపల్లె సురేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఆయన మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసి మండల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అడవిలో లభించే వెదురుతో గంపలు, తడికెలు, విసన కర్రలు తయారు చేస్తూ కుటుంబాలను పోషించుకునే చెంచులు, ఎరుకలి, మేదరి కుటుంబాలు ఇటీవల అటవీ అధికారులు తీసుకుంటున్న కఠిన చర్యలతో రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందనీ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గతంలో ఫారెస్ట్ అధికారులు తనిఖీల పేరుతో స్వాధీనం చేసుకున్న వాహనాలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎంకు విన్నవించడం జరిగిందని జనసేన నాయకులు తెలిపారు. దీంతో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధిత చెందు, ఎరుకలి, మేదరి కుటుంబాలకు ఉపాధి కల్పన పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు. వీటితోపాటు గతంలో ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాలను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని అక్కడున్న అధికారులకు డిప్యూటీ సీఎం సూచించినట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలంతో పాటు మహానంది, వెలుగోడు మండలాల జనసేన మండల అధ్యక్షులు మహానంది జనసేన నాయకులు మా రెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, విద్య, శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం





ఎమ్మిగనూరు, డిసెంబర్, 22,(రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని భాష్యం స్కూల్లో సోమవారం గణిత ఉత్సవాన్ని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ , జెడ్ఈఓ మాచాని కవిత ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ నాగరాజు ఆధ్వర్యంలో గణిత ఉత్సవాన్ని నిర్వహించారు. గణితం కు సంబంధించి కాలిబర్ టెస్టులు, రామానుజన్ క్విజ్ కాంపిటీషన్, మ్యాథ్స్ ఎక్స్పో, గణితం కు సంబంధించిన రంగవల్లిలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్ఈఓ మాచాని కవిత మాట్లాడుతూ గణితం పై పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టిన రామానుజన్ ను ఆయన జయంతిని డిసెంబర్ 22 న స్మరించుకోవడం అభినందనీయమన్నారు. లిటిల్ ఛాన్స్ ప్రధానోపాధ్యాయులు అనురాధ మాట్లాడుతూ గణితంలోని మేలకువలను మనకు తెలియజేశారని విద్యార్థులతో తెలిపారు. ఈ గణిత ఉత్సవంలో మాథ్స్ టీచర్ నాగరాజ, అన్సర్, ఈశ్వర్,,స్వాతి లను విద్యార్థుల కరతాల ధ్వనులతో మధ్య సన్మానించారు. తల్లిదండ్రులు గణిత ఉత్సవంలో పాల్గొని విద్యార్థులు చూపిన ప్రభువను కొనియాడారు. ఇందులో ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## మంగళగిరిలో 'పదవిబాధ్యత' సమావేశం

**పవన్ కళ్యాణ్తో సామినేని ఉదయభాను**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**మంగళగిరిలో నిర్వహించిన 'పదవిబాధ్యత' సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో కలిసి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, బాధ్యతల నిర్వహణ, ప్రజాసేవ లో నిబద్ధతపై ఈ సందర్భంగా నేతలు చర్చించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు,నామినేటెడ్ పదవుల్లో ఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ సిద్ధాంతా లను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని నాయకత్వం పిలుపునిచ్చింది.



## బాల్యవివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** బాల్యవివాహాలు సమాజానికి శాపమని, ఇవి పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదం ఉన్నదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ కారిడార్ లో ప్రజావినతుల స్వీకరణకు ముందు జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. చట్టప్రకారం 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలులకు వివాహం చేయడం నేరమని స్పష్టం చేశారు. బాల్యవివాహాల నివారణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. పిల్లల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, బాల్యవివాహాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

## పీజీఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో, వేగంగా పరిష్కరించాలి

### పరిష్కార విధానాన్ని స్వయంగా పరిశీలించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

### -పీజీఆర్ఎస్‌కు 276 మంది అర్జీదారులుజిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించే ప్రతి దరఖాస్తును అత్యంత నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి, పారదర్శకతతో, అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని సూచించారు. అర్జీదారుల సమస్యలను పరిష్కరించే విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలను సందర్శించి



పర్యవేక్షించనున్న నేపథ్యంలో, అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. రీ-ఓపెన్ అయిన దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న అర్జీలు, వీఐపీ గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత కాల పరిమితిలోగా వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ముఖ్యమైన ప్రజా సమస్యలు.**

కొలిమిగుండ్ల మండలం, పెట్నీకోట గ్రామానికి చెందిన కొప్పుల అశిత రెడ్డి గ్రామ పొలిమేరలోని సర్వే నెం.223లో ఉన్న 10.20 సెంట్ల భూమిని నీటి మునకగా నమోదు చేయడం జరిగిందని, దానికి సంబంధించిన పరిహార నగదు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నంద్యాల మండలం, రోజాకుంట ప్రాంతానికి చెందిన కె. సునీత ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. కొత్తపల్లి మండలం, కొక్కెరంచ గ్రామానికి చెందిన ఎం. జయన్న ఎదురపాడు గ్రామ పొలిమేరలోని సర్వే నెం.560/2లో తనకు 4 ఎకరాల భూమి ఉందని, సదరు భూమిని పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేసి పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 276 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అన్ని అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టితో జిల్లా అభివృద్ధిని వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకున్న కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధికి దోహదపడేలా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల విజయవాడలో నిర్వహించిన ఐదవ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లాలను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలనే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారన్నారు. ఈ సమావేశంలో




మొత్తం 118 అంశాలపై చర్చించగా, వివిధ శాఖలకు సంబంధించిన 95 అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 2026 జనవరి 15 నాటికి వంద శాతం ఈ-ఆఫీస్ అమలు చేయాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని ప్రభుత్వ సేవలను పూర్తిగా ఆన్లైన్ ద్వారా అందించాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. అలాగే పి4 (ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను గుర్తించి మార్గదర్శకులను మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కు సంబంధించిన అన్ని వివరాలను ప్రతి నెల 5వ తేదీలోగా తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన లక్ష్యాల సాధనలో జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు జిల్లా వ్యవసాయ అధికారిని కలెక్టర్ అభినందించారు. ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి కోసం ఐగాట్ కర్మయోగి వంటి శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే ఓపిటిఎస్ ద్వారా ఉద్యోగులు నిర్వర్తించిన పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయాల సేవలైన వాట్సాప్ గవర్నెన్స్, తప్పనిసరి బయోమెట్రిక్ హాజరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పరిశ్రమల శాఖకు సంబంధించి ఇన్వెస్ట్మెంట్ ట్రాకర్, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని, కర్మాగారాల్లో పనిచేస్తున్న 20 వేల రూపాయల లోపు వేతనం పొందే ఉద్యోగులందరికీ ఈపీఎఫ్ఓ మినహాయింపులు వర్తించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## విద్యార్థుల్లో పరిశుభ్రత అలవాట్లు పెంపొందించేందుకు 'ముస్తాబు' కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొందించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 'ముస్తాబు' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ముస్తాబు కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ప్రతి తరగతి గది, వసతిగృహంలో ఒక 'ముస్తాబు కార్నర్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్నర్‌లో అద్దం, దువ్వెన, తువ్వాలు, సబ్బు, నెయిల్ కట్టర్, హ్యాండ్‌వాష్, బకెట్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేందుకు పరిశుభ్రంగా ఉండే విద్యార్థులను 'పరిశుభ్రత నాయకులు'గా ఎంపిక చేసి, చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అంశాలను పర్యవేక్షించే బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అలాగే చేతులు కడుక్కునే సరైన విధానం, గోళ్ల సంరక్షణ, జుట్టు శుభ్రత, మరుగుదొడ్డి వినియోగం వంటి అంశాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా చార్టులు, పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోజువారీ వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లుగా మారడమే కాకుండా, పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరు కావడం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

**పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలి - జిల్లా కలెక్టర్.**

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా జిల్లాలోని 281 ఉన్నత పాఠశాలలకు ఒక్కొక్క అధికారిని ఒక్కో పాఠశాలకు ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్)గా నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను తరచుగా సందర్శిస్తూ విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం అందించి మంచి మార్కులు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2023%-%24 సంవత్సరంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో 19వ స్థానంలో, 2024లో 17వ స్థానంలో నిలిచిందని, ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను టాప్%-%10లో నిలబెట్టేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ం

## బాలికలపై లైంగిక వేధింపుల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం, బాలికలపై లైంగిక వేధింపుల నిర్మూలనపై అవగాహన, టోల్ ఫ్రీ నంబర్ల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న వేధింపులను నిరోధించే చట్టాలపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంగా బాధ్యత తీసుకొని ఈ అకృత్యాలను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో బాలికలు, యువతులపై జరుగుతున్న వేధింపులు, ఆత్మహత్యాయత్నాలు, బలవన్మరణాలు వంటి సంఘటనలపై మహిళలు, బాలికలకు అవగాహన







కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రోడ్డుపై లేదా బహిరంగ ప్రదేశాల్లో బాలికలపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే అరికట్టాలంటే అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. అవసర సమయంలో 1098 (చైల్డ్ హెల్ప్ లైన్), 112 (దిశా హెల్ప్ లైన్), 181 (ఉమెన్ హెల్ప్ లైన్), 100 (ఏపీ పోలీస్ డయల్), 108 (ఎమర్జెన్సీ సేవలు), 104 (మెడికల్ హెల్ప్ లైన్) వంటి టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించి రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోక్సో సవరణ చట్టం-2012లోని సెక్షన్ 17 ప్రకారం బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ పీడీ లీలావతి ఆధ్వర్యంలో అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్లకు, టీచర్లకు సాంసంగ్ ఫైవ్%-%జీ సెల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.

## ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యంగా ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్ లో ప్రజావినతుల స్వీకరణ అనంతరం 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమంపై ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డులను సందర్శించి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించి వివరాలు సేకరిస్తారని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా 11 కేవీ, ఎల్‌టీ, వ్యవసాయ విద్యుత్ లైన్లను కూడా పరిశీలించనున్నట్లు తెలిపారు. వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి మార్పు చేయడం, క్రిందకు వేలాడుతున్న వైర్లను సరిచేయడం, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మలను ఎత్తు పెంచడం, రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం ఇవ్వడం, స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 'డయల్ యువర్ సీఎండీ' కార్యక్రమం ద్వారా (ఫోన్ నంబర్: 89777 16661) అలాగే ప్రతి సోమవారం ఉదయం 8 గంటల నుంచి 9.30 గంటల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమం ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే విద్యుత్ సమస్యల నివారణకు టోల్ ఫ్రీ నంబర్లు 1912, 1800 425 155 333 లేదా వాట్సాప్ నంబర్ 91333 31912 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఇంధనాన్ని పొదుపుగా వినియోగించి భావితరాలకు వెలుగును అందిద్దామని, ఆన్లైన్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించి సమయాన్ని ఆదా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. అనంతరం 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమ పోస్టర్ ను కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు

## బాలాజీ కాంప్లెక్స్ బస్తీ నందు వైభవంగా జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమం.





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా హిందువులందరూ ఏకమయ్యే దిశగా ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు సిలివేరు వేణుగోపాల్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రారంభించినప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని హిందువుల సంఘటన కోసం ఇప్పటివరకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పూజ స్వామీజీ శ్రీ శ్రీ శివయోగానంద సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ హిందువులందరూ సంఘటితంగా ఉండాలని రాబోవు తరాలకు మన సాంప్రదాయాలు మన పిల్లలకి అందించాలని తెలిపారు అతిథిగా విచ్చేసిన కండే శ్యామ్ సుందర్లాల్ గారు మాట్లాడుతూ హిందుత్వం బలపడిందని హిందువుగా జన్మించడం మన పూర్వజన్మ సుకృతమని రాబోవు తరాలు హిందువులే భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్తారని చెప్పడం జరిగింది ముఖ్య వత్తగా విచ్చేసిన డాక్టర్ ఉదయ్ శంకర్ గారు హిందుత్వం వినా భారతదేశాన్ని ఊహించలేమని ప్రపంచంలో కెల్లా ఇతర సామ్రాజ్యాలపై దండెత్తని జాతి హిందూ జాతి అని గర్వంగా చెప్పగలమని మన దేవీ దేవతలకు కూడా ఆయుధాలు కలిగి ఉంటారని హిందువు ఏమీ చేతకాని వాడు కాదని అవసరమైనప్పుడు అస్త్రాలను ఉపయోగించాలని సభా ముఖంగా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారు మహిళలు పురుషులు 1700 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కాంప్లెక్స్ వాసులు దుదెల సురేష్ బాబు , కసెట్టి చంద్ర, సిరిగిరి బాలాజీ, కటకం శ్యాంప్రసాద్, ఎంవి చంద్రమౌళి, చింతలపల్లి వాసు, కె.వి రవికుమార్, పండ్లాపురం వసుమతి , డాక్టర్ మాధవి ,డాక్టర్ భార్గవ్వర్ధన్ రెడ్డి , సాత్విక్ రెడ్డి, రాయసం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
# మ్యాథమెటిక్స్ డే వేడుకలు





**రాయికల్ పట్టణం డిసెంబర్ 22 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మేడిపల్లి పట్టణంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గారి జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మేడిపల్లిలో మ్యాథమెటిక్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ సేవలు కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అనీష్ రాజు సాయి కృష్ణస్వామి రాజశేఖర్ లక్ష్మణ్ విశ్వ ప్రసాద్ నాగేశ్వరి జ్ఞానేశ్వర్ లు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మ్యాథ్స్ అధ్యాపకులు అనిష్ విద్యార్థులందరికీ పెన్నులు పంపిణీ చేయడం జరిగింది

# జగిత్యాల జిల్లాలో అందుల కొరకు ప్రత్యేక పాఠశాల నిర్మించాలి...

**- జగిత్యాల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ డిమాండ్**



**రాయికల్ పట్టణం డిసెంబర్22( రిపబ్లిక్ న్యూస్)**
అంద విద్యార్థుల కొరకు పాఠశాల హాస్టల్ ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బెక్కం జనార్ధన్జగిత్యాల జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల వేధింపులు భరించలేక విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతూ ఆత్మహత్యకు పాల్పడుతున్నారు యాజమాన్యాలపై చట్టపరివైన చర్యలు తీసుకోనీ విద్యార్థులను కాపాడావలసిందిగా తమరికి తెలిపాను జగిత్యాల జిల్లా పరిధిలో సుమారు 150 నుండి 200 మంది అంద విద్యార్థులు ఉన్నారు వారు కరీంనగర్ నిజామాబాద్ హైదరాబాద్ లాంటి నగరాల్లో చదవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అసలే అంద విద్యార్థులకు దూర ప్రయాణం వలన వారి తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారింది అభివృద్ధి చెందుతున్న కొత్త జిల్లాగా జగిత్యాలకు అన్ని విధాల వనరులు ఉన్నప్పటికీ అంద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఒక ప్రత్యేక పాఠశాల భవనం కేటాయించి హాస్టల్ వసతి కల్పించవలసిందిగా తమరికి వినతిపత్రం ఇచ్చారు. దయచేసి అంద విద్యార్థులను ఆదుకోండి వారి జీవితంలో వెలుగులు నింపలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ విజ్ఞప్తి చేశారు

## జగిత్యాల క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైన మిషన్ కాంపౌండ్

**రాయికల్ పట్టణం డిసెంబర్22( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము క్రిస్మస్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులకు క్రిస్మస్ సెలబ్రేషన్స్ ప్రతి నియోజకవర్గాలలో ప్రభుత్వం నిర్వహించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారుజగిత్యాల నియోజకవర్గ స్థాయి క్రిస్టమస్ సెలబ్రేషన్ జగిత్యాల పట్టణంలోని యేసు రక్తము గార్డెన్ బ్లడ్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ కాంపౌండ్ లో సాయంత్రము 6 గంటలకు జరుగుతుంది.కావున జగిత్యాల నియోజకవర్గం లోని పాస్టర్లు మరియు క్రైస్తవులందరూ ఈ క్రిస్మస్ సెలబ్రేషన్ లో పాల్గొనవలసిందిగా సి సి ఓ సి కమిటీ అధ్యక్షులు బడుగు లాజరస్ మరియు కమిటీ సభ్యులు అందరిని మరియు జగిత్యాల నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానిస్తున్నారు




# చేర్లకొండపూర్ కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తా

**-చేర్ల కొండాపూర్ గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారోత్సవంలో దేవుని రవి హామీ**





**రాయికల్ పట్టణం డిసెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చేర్ల కొండాపూర్ గ్రామ సర్పంచ్ గా దేవుని దువాక రవి ప్రమాణ స్వీకారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి చేయించారు గ్రామంలో వార్డు మెంబర్లను ఉపసర్పంచ్ లా ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చిరంజీవి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని దానికి మా సహకారం ఉంటుందని అన్నారు సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసే దేవుని రవి మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని మొదలు జగిత్యాల్ చెర్ల కొండాపూర్ బస్సును ఏర్పాటు చేస్తానని త్వరలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో జగిట్యాల ఆర్టీసీ డిఎం కలిసి బస్సు మాత్రం కొండాపూర్ నడిపించే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ సమావేశానికి పలువురు నాయకులు ప్రజలు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు

# రాయికల్ ప్రగతి పాఠశాల లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**-ఆకట్టుకున్న 200కు పైగా వర్కింగ్ మోడల్స్,విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు.**




**రాయికల్ పట్టణం డిసెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యాసంస్థలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన 200కు పైగా వర్కింగ్ మోడల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి గణిత శాస్త్రానికి సంబంధించిన త్రికోణమితి, ఎత్తులు%-%దూరాలు కొలిచే విధానం, వివిధ ఫార్ములాలు, ఏటీఎం నమూనా తయారీ,బేసి%-%సరి సంఖ్యలు కనుగొనే పద్ధతి,ఇండియన్ కరెన్సీ వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మక మోడల్స్‌ను ప్రదర్శించారు.విద్యార్థుల గణిత నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం భారత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించింది అనంతరం కేక్ కట్ చేసి గణిత శాస్త్రం ప్రాముఖ్యతను వివరించారు ఈ సందర్భంగా సీనియర్ గణిత ఉపాధ్యాయులను సన్మానించారు పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూగణిత శాస్త్రం విద్యార్థుల్లో తార్కిక ఆలోచన శక్తిని పెంపొందిస్తుంది ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంచి, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడతాయి" అని తెలిపారు.ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల సర్పంచ్గా నిరటి శ్రీనివాస్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం......

**-హాజరైనా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి**




**రాయికల్ పట్టణం డిసెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి ఎంపీడీవో బింగి చిరంజీవి హాజరయ్యారు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ కుమార్ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయికృష్ణ, 14 మంది వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తానని నాకు సహకరించిన గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రజలు అధికారులు పాల్గొన్నారు

# వార్డు సభ్యుల ఆందోళన



**మల్లాపూర్ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఉపసర్పంచ్ తమకు ఇస్తానన్న డబ్బులు ఇవ్వకపోవడంతో వార్డు సభ్యులు రోడ్డుపై నిరసన తెలిపిన ఘటన సోమవారం మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో ఉపసర్పంచ్ పదవి కోసం వేలం పాట నిర్వహించగా ఒక సభ్యుడు ఒక్కో వార్డు సభ్యుడికి రెండు లక్షల ఇరవై వేలు ఇస్తానని ఒప్పందం చేసుకుని చేతులు ఎత్తి వేయడంతో మధ్యలో బారాస జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కలుగచేసుకొని మూడు లక్షలకు ఒప్పందం కుదిర్చాడు. తీరా ప్రమాణ స్వీకారం రోజున ఇస్తానన్న పైసలు ఇవ్వలేదని వార్డు సభ్యులు రోడ్డుపై ఆందోళనకు దిగడంతో గ్రామంలో సర్వత్రా చర్చనీయాంశం అయింది.

# సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరించిన తీట్ల లహరి రాజేశ్

**మల్లాపూర్ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తీట్ల లహరి రాజేష్ సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా లహరి మాట్లాడుతూ ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఊర్లో ఉన్న ప్రతి సమస్యను తీర్చుతామని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినీత,



సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉపసర్పంచ్ నందిని మల్లేష్, వార్డు సభ్యులు బాస రాజిరెడ్డి, బొల్లారపు లక్ష్మీ, బొల్లారపు పుష్ప, బైర నర్సు, మహమ్మద్ బషీర్, కలుసాని రాజన్న, కత్తి నరేష్, బైర లక్ష్మి, మహమ్మద్ మహమూద గార్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉపసర్పంచ్ గనవేని నందిని మల్లేశ్, కారోబార్ సుధాకర్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కెసిఆర్ నోటా సురేష్ మాట





**హత్నూర :22 డిసెంబర్ 2025 (రిపబ్లిక్ న్యూస్ )** కేసిఆర్ నోటా సురేష్ మాట ప్రస్తావనకు వచ్చింది రానున్న జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో బలమైన యువ నాయకులను పోటీలో దింపాలని బి అర్ ఎస్ పార్టీ యొచ్చిస్తుందని విశ్వానియా వర్గాలు తెలిపాయి నిన్న జరిగిన బి అర్ ఎస్ భావాన్లో విశ్రుత సమావేశంలో కేసీఆర్ గారు ప్రస్థావించినట్టు తెలుస్తుంది హత్నూర మండలంలో బలమైన నాయకుడు గ పేరు వున్నా ఎర్రుల సురేష్ పేరును ప్రస్థావించినట్టు సమాచారం పార్టీ సింబల్ తో వచ్చే ఎన్నికలు కాబట్టి గెలుపు కాయమని సంతోషాన్ని వ్యక్తం చేశారు

# ఇసుక అక్రమ రవాణా ఏడు ట్రాక్టర్లు సీజ్



**మల్లాపూర్ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సాతారాం పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రాక్టర్లను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు.

## జగిత్యాల జిల్లాలో 12 కొత్త సొసైటీలా ఏర్పాటుకు ప్రతిపాదనలు




**రాయికల్ పట్టణం డిసెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో మొత్తము 51ప్రాథమిక సహకార సంఘాలు ఉండగా ఒక లక్ష యాభై వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు అయితే జిల్లాలు 12 కొత్త సొసైటీలు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వంకు పంపారు
జిల్లాలోని మోర పెల్లి త్వరలో పొరండ్ల లక్మిపూర్ మద్దులపల్లి రాపల్లి వర్ష కొండ సాగర్ కొత్త ధామరాజుపల్లి బుగ్గారం మన్నెగూడెం అంబర్పేట్ కట్కాపూర్ లో ట్రైబల్ సొసైటీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ అధికారులకు ప్రతి పాదనలు పంపారు

# కోనయపాలెంలో వివాహానికి హాజరైన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం కోనయపాలెం గ్రామంలో సోమవారం ఉలవలపూడి నాతనేయులు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, కూటమి నేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో.....
## డా .బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎం.ఎస్సి బోటనీ తరగతుల ప్రారంభం



**రాయికల్ పట్టణం డిసెంబర్ 22 ( రిపబ్లిక్ న్యూస్)** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి లో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి అనుబంధంగా ఎం.ఎస్సి బోటనీ తరగతులు విజయవంతంగా ప్రారంభమయ్యాయిఇది కళాశాలలోనే కాకుండా బోటనీ విభాగం ద్వారా మొదటిసారిగా ప్రారంభమైన పీజీ కేంద్రం కావడం విశేషంఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, తరగతులను అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓపెన్ యూనివర్సిటీ విద్య ద్వారా ఉద్యోగులు, గ్రామీణ విద్యార్థులు, విద్యాభ్యాసాన్ని కొనసాగించలేని వారికి ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారుకార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. మురళి మాట్లాడుతూ, కళాశాలలో పీజీ కేంద్రం ప్రారంభం కావడం విద్యారంగ అభివృద్ధికి దోహదపడుతుందని అభినందించారు ఈ పీజీ కేంద్రం ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించిన బోటనీ విభాగాధిపతి డా. తిరుకొవెల శ్రీనివాస్ మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎం.ఎస్సి బోటనీ కోర్సు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన బోధన, పరిశోధనా దృక్పథం అందించడమే లక్ష్యమని తెలిపారు

ఈ కార్యక్రమాన్ని డా. పదాల తిరుపతి సమన్వయం చేయగా బోటనీ అధ్యాపకులు డా. ఎం.డి. తాహేర్ హుస్సేన్, డా. బుంగా తిరుపతి పాల్గొన్నారు. అలాగే ఎం.ఎస్సి బోటనీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం కలిసి పీజీ కేంద్రం ప్రారంభానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రామాజీపేట ఉప సర్పంచ్ ఇద్దాం సుధీర్ రెడ్డిని శాలువాతో సత్కరించిన డాక్టర్ గట్టు నరేష్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 22 ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట ఉప సర్పంచ్ గా ఇద్ధం సుధీర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సాల్వాతో డాక్టర్ గట్టు నరేష్ ఎం ఎస్ సి ఆర్థోపెడిక్ సత్కరించారు సుదీర్ రెడ్డి ని గెలిపించినందుకు రామాజీపేట గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు రాజకీయ క్షేత్రంలో మున్ముందు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని డాక్టర్ నరేష్ అన్నారు ప్రగతి స్కూల్ 2001 2002 బ్యాచ్కు చెందిన చిన్ననాటి మిత్రులు శాలువాలతో ఇద్ధం సుధీర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు గ్రామస్తులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ గట్టు నరేష్ డాక్టర్ సురేష్ పొన్నం శ్రీకాంత్ పొన్నం తిరుపతి రంజిత్ సతీష్ కోల రాజు బెతి విజయ్ రాము నవీన్ అనిల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే వేడుకలు






**రాయికల్ పట్టణం డిసెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో తేదీ శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని నేషనల్ మ్యాథమెటిక్స్ డే వేడుకలు జరుపుకోవడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులకు గణిత వారోత్సవాలు నిర్వహించారు విద్యార్థులకు వివిధ రకాలైన మాథ్స్ మోడల్, ప్రాజెక్ట్, ఆక్టివిటీస్, క్విజ్ పోటీలు, మెమరీ టెస్ట్, ఫార్ములా టెస్టు నిర్వహించడం జరిగింది ఉదయం పాఠశాల ఆవరణలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ జే తిరుపతి రావు గ ప్రిన్సిపల్ జే వేణుగోపాల్ రావు పూలమాల సమర్పించారు. విద్యార్థులు మాథ్స్ డే 1729 నెంబర్ ఆకారంలో కూర్చుని చూపరులను అలరించారు. పాఠశాల ఆవరణలో సందర్శన నిమిత్తం గణిత శాస్త్ర శాస్త్రవేత్తల ఫోటోలు ఏర్పాటు చేయడమైనది. అనంతరం పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ నిజజీవితంలో గణితం యొక్క అవసరం చాలా ఉంది మరియు గణితం లేనిదే ఏ పని చేయలేము అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు గణితం మీద మంచి పట్టు సాధిస్తే విద్యార్థులు ఇతర విషయాలపై పట్టు ఉంటుందని వివరించారు మరియు శ్రీనివాస రామానుజన్ యొక్క జీవితం గురించి కొన్ని అంశాలను ప్రస్తావించారు అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ఆక్టివిటీలు వారి యొక్క పోషకులు సందర్శించి విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గారు ప్రిన్సిపాల్ గఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు

# ధర్మాజీపేట సర్పంచ్ వాకిటి గంగారెడ్డి బిజెపికి రాజీనామా చేసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిక






**రాయికల్ పట్టణం డిసెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం ధర్మాజీపేట సర్పంచ్ వాకిటి గంగారెడ్డి బిజెపికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు జగిత్యాల ఇందిరా భవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాలిక సుధాకర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తో చేరారు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు ఇదిలా ఉండగా ధర్మాజీపేటలో వాకిటి గంగారెడ్డిని బిజెపి రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు ఈ సందర్భంగా గ్రామానికి సర్పంచ్ కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లింగంపేట శ్రీనివాస్ చీటీ శేఖర్రావు మూడపెల్లి భూమన్న గుగులావత్ పరశురాం బలుసు రంజిత్ మేండే నికిల్ మల్లేష్ మహేష్ జానీ సతీష్ సిద్దు మహేష్ నితిన్ పాల్గొన్నారు

# గ్రామాలలో ప్రజలకు గుర్తుకు వచ్చేది మొదలు సర్పంచ్ మాత్రమే


**- జగిత్యాల జిల్లాలో పలు గ్రామాలసర్పంచులు ప్రమాణ స్వీకరణ హాజరు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**





**రాయికల్ పట్టణం డిసెంబర్22( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల నియోజకవర్గంలో లక్ష్మిపూర్ , నర్సింగపూర్ , చల్గల్ , దరూర్ , సింగారవు పేట్ , అల్లిపూర్ , ఉప్పుమడుగు , అయోధ్య , మహితపూర్ గ్రామాలలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులకు, ఉప సర్పంచులకు వార్డు సభ్యులకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారుసర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని, జీవన్ రెడ్డి మాట్లాడారుతనకు గ్రామాలతో అనుబంధం నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతోంది. ప్రజా జీవితంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగడానికి, రాజకీయ అరంగేట్రానికి గ్రామపంచాయతీలు అండగా నిలిచాయిగ్రామాలతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారుప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతీ వ్యవస్థకు ఎనలేని ప్రాధాన్యత ఉంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు, పర్యవేక్షణ బాధ్యత గ్రామ సర్పంచులపై ఉందిప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత గ్రామ సర్పంచులు, పాలక మండలి సభ్యుల పై ఉంది.రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులది ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన పాత్రగ్రామాల్లో ఏ సమస్య ఉన్నా ముందుగా గుర్తుకు వచ్చేది సర్పంచ్ మాత్రమేఅర్హతకు అనుగుణంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలక మండలి పై ఉంది...కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేసేందుకు దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేశారు.ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు కేంద్రం నుండి నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు అవుతున్నాయి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో దేశంలోని గ్రామీణ నిరుపేదలందరికీ ఉపాధి కల్పించాలనే సంకల్పంతో జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టారు దేశ సస్వాతంత్ర్యం కోసం భారత జాతిని ఏకం చేసిన మహాత్ముడు గాంధీజీ పేరును జాతీయ ఉపాధి హామీ పథకానికి పెట్టారుప్రపంచంలో ఎక్కడ లేని విధంగాదేశంలోని గ్రామీణ నిరుపేదలందరికీ వ్యవసాయ పనులు లేనప్పుడు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ప్రారంభించారు.నాడు యూపీఏ ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ ఉపాధి హామీ పథకం నేడు గ్రామాల అభివృద్ధికి ఆధారమైంది. జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి, కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటుగ్రామాల్లో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ఉపాధి హామీ నిధులే ఆధారం అయ్యాయిసర్పంచ్ గ్రామాన్ని తమ కుటుంబంగా భావించి, ఎవరికి ఏ అపద వచ్చినా అందుబాటులో ఉండి సేవలు అందించాలి అని సర్పంచ్లకు జీవన్ రెడ్డి హితవు పలికారు

# అల్లీపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించిన రాయికల్ మండల మజీ ప్రజాపరిషత్ కోఆప్షన్ నెంబర్ ముఖిద్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా అల్లీపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి నేడు బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్? గౌతమిఉప సర్పంచ్? వార్డు మెంబర్లకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మండల పరిషత్ మాజీ కొ అప్షన్ మెంబర్ యం ఏ మోఖీద్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు. పల్లెల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం అనే నినాదాన్ని అనుసరిస్తూ అల్లీపూర్ గ్రామ అభివృద్ధి కోసం మీరందరు నిస్వార్థంగా కృషి చేయాలని నూతన పాలకవర్గానికి ముఖిద్ కోరారు

# జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే
# మళ్ళీ రాజకీయాల్లో కొనసాగుతా

**-100 ఫీట్ల వెడల్పు తో యావర్ రోడ్డు ను కమర్షియల్ జోన్ గా మార్చడం జరిగింది**

**-ఇంటిగ్రేటెడ్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం,మినీ స్టేడియం నిర్మాణానికి స్థలం మంజూరుకు సీఎం హామీ**

**-204 కోట్ల తో నిర్మించనున్న హాస్పిటల్ బిల్డింగ్ కు త్వరలో సీఎం,మంత్రుల భూమిపూజ -జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**రాయికల్ పట్టణం డిసెంబర్22( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కార్యాలయం లో కలిసి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నీ వారి కార్యాలయం లో కలిసిజగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్డు విస్తరణ గురించి చర్చించడం జరిగింది2001 ముందు 80 ఫీట్ ల రహదారి గా యావర్ రోడ్డు ఉందియావర్ రోడ్డు మొదటి నుండి వ్యాపార సముదాయాలు కలిగి అతి తక్కువ నివాస ప్రాంతం కలిగి ఉన్నది

చాలా ప్రాంతం రెసిడెన్షియల్ పబ్లిక్ సెమీ పబ్లిక్ జోన్ గా ఉన్నది .అలాంటి దాన్ని 2021 లో 100 ఫీట్ల రోడ్డు తో కమర్షియల్ జోన్ గా మార్చడం జరిగింది

రెసిడెన్షియల్ జోన్ గా మార్చడం వల్ల నేటి నిర్మాణాలు 100 ఫీట్ల వెడల్పు తో జరుగుతున్నాయి.

గతంలో 30,50,80 ఫీట్ల పై అనుమతి పొంది నిర్మించిన వాటిని తొలగించాలంటే వారికి నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంటుంది అని దీని కోసం రోడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని కోరగా వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీదేవి కి ఆదేశాలు ఇవ్వడం జరిగిందిజగిత్యాల పట్టణానికి రాష్ట్రంలోనే అత్యధిక నిధులు 62.50 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు, యావర్ రోడ్డు విస్తరణ కు హామీ ఇచ్చినందుకు గాను గౌరవ ముఖ్యమంత్రి ని శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలపడం జరిగింది

జగిత్యాల కు ఇంటిగ్రేటెడ్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం మంజూరు అయింది అని ,10 ఎకరాల్లో మినీ స్టేడియం ఇండోర్ స్టేడియం నిర్మాణానికి స్థలం సమస్య గా మారిందని,ప్రజల సౌకర్యార్థం చల్గల్ వద్ద వాలంతరీ స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి ని కోరగా స్పందించిన ముఖ్యమంత్రి సెక్రటరీ ఇరిగేషన్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్ రాహుల్ బొజ్జ తో మాట్లాడి స్థలం కేటాయించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఇట్టి స్థలం విషయం లో గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి కోరడం జరిగింది అన్నారు ముఖ్యమంత్రి 204 కోట్లు మంజూరు కాగా 135 కోట్ల తో హాస్పిటల్ బిల్డింగ్ కు టెండర్ ప్రక్రియ పూర్తిఅయిందని,భూమిపూజ కార్యక్రమానికి రావాలని కోరడం జరిగింది జనవరి లో భూమిపూజ కార్యక్రమం ఉంటుందని, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీ కూడా తెలియజేయడం జరిగింది అని అన్నారు.

యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే మళ్ళీ రాజకీయాల్లో కొనసాగుతా అని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు

# అభిజ్ఞ హై స్కూల్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

**గణిత శాస్త్రగునుడు శ్రీనివాస రామాంజన్ సేవలు మరువలేనివి**










**హత్నూర : 22 డిసెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్ )** దౌల్తాబాద్ పట్టణంలో ని అభిజ్ఞ హై స్కూల్ పాఠశాలలో సోమవారం గణిత శాస్త్రగునుడు శ్రీనివాస రామాంజన్ జన్మదిన దినోత్సవ కార్యక్రమాన్ని అంగరంగా వైబంగా నిర్వహించారు దాదాపు 100 ప్రాజెక్టు వర్కులు విద్యార్థి విద్యార్థులు నిర్వహించారు ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ మేడం గారు రామాంజన్ రాసిన మ్యాజిక్ స్కర్, ప్యూర్ మ్యాథ్స్ కు చెందిన దియారీ మాక్ టీట ఫంక్షన్ చాలా ప్రసిద్ధి పొందయని ప్రిన్సిపాల్ మేడం తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సార్ మరియు ఉపాధ్యాయులు మరియు టీచర్స్ పద్మ శ్రీ టీచర్, మరియు రామకృష్ణ సార్, అజయ్ సార్ మరియు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు

# ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం



,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమై నయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు? మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది? ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించిండ్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం? కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి. అయితే మేధావుల సమక్షంలో అసెంబ్లీ బయట చర్చిస్తే మంచిది.

## రన్‌వేపై నేలపై కూర్చుని పరీక్ష

### ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్



**భువనేశ్వర్,,డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బందిని అభ్యర్థులను పర్యవేక్షించారు.ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.

---------

## రాజధాని గ్రామాల్లో మౌళిక సదుపాయాలు

### జనవరి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం


### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



గుంటూరు,,**డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్)::** జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షలతో నిర్మించిన రోడ్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రపంచంలో టాప్ 5 లో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రాజధానిలోని 29 గ్రామాల్లో జనవరి నుంచి మౌలిక వసతుల పనులు చేపడతామని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ల్యాండ్ పూలింగ్ కు ఎవరైనా ముందుకు రాకుంటే అప్పుడు భూసేకరణ పై నిర్ణయం తీసుకుంటామన్నారు.

## భారత్, న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం


### ఇరు దేశాల మధ్య కుదరిన ఒప్పందం



న్యూఢిల్లీ,,**డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్-న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఎ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చుకుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదుర్చుకున్నది ఏడవ ఒప్పందం. '9 నెలల సమయంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలనే ఉమ్మడి ఆశయం, రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఎఫ్‌టిఎపై ఇద్దరు నాయకులు అంగీకరించారు అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఃూగా, ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. మార్కెట్‌ను మెరుగుపరుస్తుంది. పెట్టుబడి ప్రవాహాలను ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో న్యూజిలాండ్ నుండి భారత్‌లో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి సాధించడంపై ఇరువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. న్యూజిలాండ్ నుండి భారత్‌కి అయ్యే ఎగుమతులకు 95 శాతం సుంకాలను తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల రాబోయే రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయని అంచనా. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా కివీ ఉద్యోగాలు, అధిక వేతనాలు, కష్టపడి పనిచేసే న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చారు. అప్పుడు ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. నాలుగుసార్లు చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

## అసోం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం

### 25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి



తిరుమల,,**డిసెంబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్భుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన

ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరించారు. ఈ అంశాన్ని సౌహార్దపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి, ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

---------

# అనీల్ రావిపూడి అదుర్స్
# ఎఐతో ప్రచార వీడియో వైరల్

సినిమా ప్రమోషన్ల విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. తనదైన పంథాలో కొత్త ఐడియాలను అప్లై చేస్తూ, ప్రతి సినిమాను విడుదలకు ముందే ట్రెండింగ్‌లో ఉంచడంలో అనిల్ దిట్ట. ప్రస్తుతం ఆయన మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' విషయంలో కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ దగ్గర నుంచే వరుసగా క్రియేటివ్ ప్రమోషనల్ వీడియోలు రిలీజ్ చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు అనిల్. సినిమాతో సంబంధం ఉన్న ప్రతి అంశాన్ని ప్రమోషన్‌గా మార్చి వైరల్ చేయడంలో మరోసారి తన మార్క్ చూపిస్తున్నారు. లేటెస్ట్‌గా అనిల్ రావిపూడి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని కూడా తన సినిమా ప్రమోషన్స్ కోసం వినియోగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అలా నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి? ఇలా నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకు‘ అంటూ అనిల్ షేర్ చేసిన ఈ వీడియో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇందులో చిరంజీవి కెరీర్‌లోని క్లాసిక్ సినిమాలు.. ఖైదీ, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, జగదేకవీరుడు అతిలోక సుందరి, ముఠామేస్త్రీ, అంజి, ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్, ఠాగూర్ వంటి చిత్రాల సెట్స్‌కు అనిల్ వెళ్లినట్టుగా ఏఐ వీడియోను రూపొందించారు. మెగాస్టార్‌తో కలిసి



ఉన్నట్టుగా చూపిస్తూ తన అభిమానాన్ని వినూత్నంగా ఆవిష్కరించారు. వింటేజ్ చిరుని పరిచయం చేస్తూ రూపొందించిన ఈ వీడియో మెగా అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తోంది. నెట్టింట ఈ వీడియోకు భారీ స్పందన వస్తుండగా, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది నెటిజన్లు మాత్రం 'అనిల్ ప్రమోషన్ స్టాట్రజీ మామూలుగా లేదు? సినిమా కోసం ఏదీ వదలడం లేదుగా‘ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, 2025 సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి, 2026 సంక్రాంతికి కూడా అదే ఫీట్‌ను రిపీట్ చేయాలనే ఎ÷-లాన్‌లో ఉన్నారు. అందులో భాగంగానే మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' తో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 12న భారీ స్థాయిలో విడుదల కానుంది. అలాగే వెంకీ మామ (వెంకటేష్) ఈ మూవీలో తొలిసారి చిరంజీవితో కలిసి గెస్ట్ రోల్‌లో కనిపించనుండటం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.

# ఉగాది నాటికి నంది అవార్డులు
## మంత్రి కందుల దుర్గేశ్



కందుల దుర్గేశ్‌సినీ ప్రముఖులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని వెల్లడిఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్న మంత్రిటాలీవుడ్ కి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఉగాది నాటికి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖల నేతృత్వంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని... ఏపీలో షూటింగులు, సినిమా టికెట్ రేట్లు, హై బడ్జెట్ సినిమాల టికెట్ ధరలపై చర్చిస్తామని చెప్పారు. ఆ సమావేశం అనంతరం సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏపీలో షూటింగ్ చేసుకునే సినిమాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.



# సమంతకూ తప్పని అభిమానుల తాకిడి

అభిమానుల అత్యుత్సాహం వల్ల 'ది రాజాసాబ్' ఈవెంట్‌లో నిధి అగర్వాల్ ఇబ్బంది పడిన సంఘటన మరువక ముందే సమంతకు కూడా అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. తాజాగా హైదరాబాద్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె తిరిగి తన కారు వద్దకు వెళ్తుండగా అభిమానులు ఒక్కసారిగా సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో సమంత ఇబ్బంది పడ్డారు. బాడీగార్డ్‌లు ఆమెను జాగ్రత్తగా కారు ఎక్కించడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు అభిమానుల తీరును తప్పుపడుతున్నారు.



# బుట్ట బొమ్మ లైనప్.. లక్కు తగిలితే మాత్రం..!

బుట్ట బొమ్మ పూజా హెగ్దే తెలుగులో గ్యాప్ తీసుకున్నా కూడా తమిళ, హిందీ భాషల్లో ఆఫర్లు అందుకుంటుంది. రాధే శ్యాం తర్వాత మహేష్ బాబు గుంటూరు కారం సినిమాకు ముందు సైన్ చేసిన అమ్మడు ఆ తర్వాత ప్రాజెక్ట్ నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి అమ్మడికి తెలుగులో అవకాశాలు లేవు. స్టార్ ఛాన్స్ లే కాదు మీడియం రేంజ్ హీరోలు కూడా పూజాని తీసుకోలేదు. ఐతే ఈ టైంలో పూజా హెగ్దేకి తమిళ పరిశ్రమ అండగా ఉంది. సూర్యతో రెట్రో చేసిన అమ్మడు అది రిజల్ట్ ఎలా ఉన్నా కూడా మరో రెండు ఛాన్స్ లు ఇచ్చింది. దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో.. పూజా హెగ్దే తమిళ్ లో ప్రస్తుతం లారెన్స్ తో కాంచన 4, దళపతి విజయ్ తో జన నాయగన్ చేస్తుంది. ఈ రెండిటితో పాటు ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో ఛాన్స్ పట్టేసింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నెలకుడితి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమాలో పూజా బేబ్ హీరోయిన్ గా నటిస్తుంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఇదే కాకుండా బాలీవుడ్ లో హై జవాని తో ఇష్క్ హోనా హై సినిమా కూడా చేస్తుంది అమ్మడు. వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా సెట్స్ మీద ఉంది. బాలీవుడ్ లో స్టార్ రేంజ్ కోసం ట్రై చేసిన పూజా హెగ్దే అక్కడ వరుస సినిమాలు చేస్తున్నా పెద్దగా క్రేజ్ రాలేదు. తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా సరైన టైం లో మళ్లీ ఇక్కడ అవకాశాలు లేకుండా అయ్యింది. ఐతే ప్రస్తుతం అమ్మడి చేతిలో 4 సినిమాలు లైన్ లో ఉన్నాయి. వీటితో కచ్చితంగా తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది పూజా హెగ్దే. పూజా హెగ్దే థై షోకి సెపరేట్ ఫ్యాన్స్.. పూజా హెగ్దే సినిమాలో ఉందంటే గ్లామర్ కి ఢోకా లేదన్నట్టే లెక్క. అమ్మడి థై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. మొన్నటిదాకా సౌత్ లో తనకు ఉన్న పాపులారిటీతో సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో నెట్టుకొచ్చిన పూజా హెగ్దే ఇప్పుడు తన పూర్తి ఫోకస్ సినిమాలే అనేస్తుంది. దుల్కర్ సినిమాతో తెలుగులో సత్తా చాటాలని చూస్తున్న అమ్మడి ప్రయత్నాలు ఎంతవరకు వర్క్ అవుట్ అవుతాయన్నది చూడాలి. పూజా హెగ్దే మాత్రం తనకు అవకాశాలు ఉన్నా లేకపోయినా కాన్ఫిడెన్స్ ని మాత్రం లూజ్ అవ్వట్లేదు. తెలుగులో టైర్ 2 హీరోలతో అయినా నటించేందుకు అమ్మడు రెడీ అనేస్తుంది. దుల్కర్ సినిమా తర్వాత ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బ్రహ్మానందం భేటీ..
## తాను గీసిన చిత్రపటం అందజేత

హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపది ముర్ముతో బ్రహ్మానందం భేటీబ్రహ్మానందాన్ని శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందించిన రాష్ట్రపతిప్రతిగా తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రాన్ని రాష్ట్రపతికి బహూకరించిన బ్రహ్మీటాలీవుడ్ హాస్యనటుడు బ్రహ్మానందం నిన్న (ఆదివారం) హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి బ్రహ్మానందాన్ని శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ప్రతిగా బ్రహ్మానందం తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ఇద్దరూ కొంతసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఈ భేటీకి గల కారణం అధికారికంగా వెల్లడికాలేదు. అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. బ్రహ్మీ కేవలం నటుడే కాకుండా గొప్ప చిత్రకారుడు కూడా. ముఖ్యంగా పెన్సిల్ ఆర్ట్‌లో దేవుళ్ల చిత్రాలను అద్భుతంగా గీస్తారు. ఖాళీ సమయాల్లో తన మనసుకు నచ్చిన చిత్రాలను గీయడం ఆయనకు ఎంతో ఇష్టం. ఆయా చిత్రాలను తనను కలిసే ప్రముఖులకు బహుమతిగా అందించడం బ్రహ్మానందం ప్రత్యేకత. కృష్ణంరాజు నుంచి రామ్ చరణ్ వరకు ఎంతోమందికి ఆయన గీసిన చిత్రాలను అందించారు. కాగా, వయోభారంతో ఇటీవల సినిమాల సంఖ్య తగ్గించినా అప్పుడప్పుడు ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తూ ప్రేక్షకులను నవ్విస్తూనే ఉన్నారాయన. తాజాగా విడుదలైన 'గుర్రం పాపిరెడ్డి' సినిమాలో ఆయన సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రపతితో సమావేశమైన ఈ సందర్భం బ్రహ్మానందం వ్యక్తిత్వానికి మరో గౌరవ ఘట్టంగా సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.



# 24న మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.

-----

